



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 143 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 28 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :143 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 28 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# పనితీరు బాగోకపోతే పదవులు ఊడతాయి

## నేతలకు చంద్రబాబు వార్నింగ్



- పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదు.. నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదన్న చంద్రబాబు
- పదవులు పొందిన నేతల పనితీరుపై ప్రతి 3 నెలలకోసారి సమీక్ష
- జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని దిశానిర్దేశం
- అధికారాన్ని నిలబెట్టుకోవడం అందరి బాధ్యత అని నేతలకు సూచన
- గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తీవ్ర విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:** పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదని, ఏ నాయకుడైనా సరే నిర్లక్ష్యం వహించినా, వివాదాలు సృష్టించినా పక్కనబెట్టడానికి వెనుకాడబోనని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అధికారం వచ్చిందన్న భావనతో ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు."పార్టీలో పదవులు పొందిన వారి పనితీరును ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తాను. సరిగా పనిచేయకపోతే వారిని తప్పించి, మరొకరికి అవకాశం కల్పిస్తాను. పార్టీలో తీసుకొస్తున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పు రావాలి. వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీలు కీలకమని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కూడా పార్లమెంట్ అధ్యక్షులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలని, 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే మరో పది ఓట్లు అదనంగా వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు

- మిగతా 2లో...



## టీడీపీ వర్క్‌షాప్... కార్యకర్తల మధ్యలో కూర్చున్న చంద్రబాబు

- టీడీపీ పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- నాయకులతో కలిసి కూర్చుని శిక్షణ పొందిన అధినేత
- కార్యకర్తే పార్టీకి అధినేత అని మరోసారి చాటిచెప్పిన వైనం
- పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పథకాలపై 1050 మందికి శిక్షణ
- చంద్రబాబు నిరాడంబరత స్ఫూర్తిదాయకమన్న నేతలు, కార్యకర్తలు

- మిగతా 2లో...

## ఏపీకి రానున్న రాహుల్ గాంధీ... షర్మిల ఆహ్వానానికి గ్రీన్ సిగ్నల్



- ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమైన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని రాహుల్‌కు ఆహ్వానం
- షర్మిల విజ్ఞప్తికి సానుకూల స్పందన... ఏపీకి వస్తానని రాహుల్ హామీ
- వైఎస్సార్ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి నుంచే ఉద్యమం ప్రారంభం

- మిగతా 2లో...



## ఢిల్లీలో చారిత్రక ఘట్టం..

### భారత్-ఈయూ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఖరారు

- భారత్, యూరప్ సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు
- 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించిన ఈయూ కమిషన్ అధ్యక్షురాలు
- 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత తుది రూపం
- భారత్ నుంచి 97 శాతం ఎగుమతులపై సుంకాల రద్దు
- వచ్చే ఏడాది నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం

- మిగతా 2లో...



## మేము సూపర్‌పవర్‌గా మారాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిందే

- అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా భారత్ అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య
- కెనడా సూపర్ పవర్ కావాలంటే భారత్‌తో వ్యాపారం చేయాలన్న మంత్రి టిమ్ హాడ్గ్‌సన్
- ముడిచమురు, సహజ వాయువుల రవాణాకు కెనడా సిద్ధంగా ఉందన్న ఆ దేశ మంత్రి

- మిగతా 2లో...



# ముగిసిన హల్వా వేడుక...

## బడ్జెట్ ప్రవేశపెట్టేవరకు వాళ్లు బయటికి రారు!

- కేంద్ర బడ్జెట్ 2026-27 తయారీలో ముగిసిన హల్వా వేడుక
- ఈ వేడుకతో ప్రారంభమైన బడ్జెట్ అధికారుల 'లాక్-ఇన్' పీరియడ్
- ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- మొబైల్ యాప్‌లోనూ అందుబాటులో ఉండనున్న బడ్జెట్ పత్రాలు
- ప్రసంగం పూర్తయ్యాకే యాప్‌లో బడ్జెట్ వివరాలు వెల్లడి

- మిగతా 2లో...

కేంద్ర బడ్జెట్ 2026-27 రూపకల్పన ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. ఏటా బడ్జెట్ తయారీలో చివరి ఘట్టానికి సూచనగా నిర్వహించే సంప్రదాయ 'హల్వా వేడుక' మంగళవారం నాడు ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో ఉన్న బడ్జెట్ ప్రెస్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ ముగింపు దశకు వచ్చిందని, ఇక ప్రింటింగ్ ప్రారంభమవుతుందని ఈ వేడుక సంకేతాన్నిస్తుంది. ఈ వేడుక ముగిసిన వెంటనే బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న కీలక అధికారులు 'లాక్-ఇన్' పీరియడ్‌లోకి వెళతారు. ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే వరకు వీరంతా బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా పూర్తి ఏకాంతంగా గడుపుతారు. ఫోన్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలకు కూడా దూరంగా ఉంటారు. బడ్జెట్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన,

## దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె... స్తంభించిన సేవలు




- వారానికి 5 రోజుల పనిదినాల కోసం దేశవ్యాప్త సమ్మె
- ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్
- యూఎఫ్‌బీయూ పిలుపుతో నిరసన బాట పట్టిన ఉద్యోగులు

- మిగతా 2లో...


## జోగి రమేశ్ ను కలిసిన కేతిరెడ్డి... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

- ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్నందుకు జోగి రమేశ్ ను జైల్లో పెట్టారన్న కేతిరెడ్డి
- ప్రభుత్వ తప్పిదాలపై రమేశ్ పోరాటం చేస్తూనే ఉంటారని వ్యాఖ్య
- తనపై ఉన్న కేసును కొట్టేయించుకోవాలని చంద్రబాబు చూస్తున్నారని విమర్శ



మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రామును తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈరోజు ఆయన జోగి రమేశ్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతున్నందుకు 83 రోజులు జైల్లో పెట్టారని, చంద్రబాబు సర్కార్ వచ్చిన తర్వాత తప్పుడు కేసులు పెట్టి అందరినీ ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు.

- మిగతా 2లో...



## పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

### టీడీపీ శ్రేణులకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం

- రాష్ట్ర అభివృద్ధికి కనీసం 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని సూచన
- పార్టీ నేతలు అలక వీడి, ఐక్యంగా పనిచేయాలని పిలుపు
- శిక్షణ తరగతుల్లో నిత్య విద్యార్థిలా వెనుక కూర్చుని పాఠాలు విన్న లోకేశ్
- యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు

- మిగతా 2లో...



## పడిపోతున్న డాలర్.. నిలకడగా రూపాయి

- ప్రపంచ మార్కెట్లో బలహీనపడుతున్న అమెరికా డాలర్
- డాలర్‌తో పోలిస్తే రూ.90 వద్ద స్థిరంగా భారత రూపాయి
- భారత్‌లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగే అవకాశం
- అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో డాలర్‌పై ఒత్తిడి

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభంలో భారతం

భారత దేశం నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. నిశ్చల జీవనశైలి, జన్యుశాస్త్ర కారణాలతో పాటు మనం తీసుకునే ఆహార పదార్థాల వల్ల 'ఇన్సులిన్ నిరోధకత(ఇన్సులిన్ రెసిస్టెన్స్), జీవక్రియ సిండ్రోమ్ (మెటబాలిక్ సిండ్రోమ్) లక్షణాలు కనిపిస్తాయి. మన సాధారణ ఆహారంలో అధికంగా రొట్టెలు, బియ్యపు అన్నం తినడం, బంగాళాదుంపలు తీసుకోవడం, సమోసాలు/బజ్జీలు/బిస్కెట్లు నమలడం, చక్కెరలతో కూడిన శీతల పానీయాలు తాగడం, మైదా పదార్థాలు తీసుకోవడం, బర్గర్ ఫిజ్జాలు ఇష్టపడడం, స్నాక్స్ నమలడం, స్వీట్లు తినడం లాంటివి తీసుకోవడంతో భారతీయులకు జీవక్రియ సంబంధ అనారోగ్యాలు అధికంగా బయట పడుతున్నాయి. దీని ఫలితంగా భారతదేశం "మధుమేహ కేంద్రంగా భారత్" లేదా "డయాబెటిస్ క్యాపిటల్ ఆఫ్ వరల్డ్"గా కీర్తించబడుతున్నది. శరీర కణాలు క్లోమం ఉత్పత్తి చేసే ఇన్సులిన్ హార్మోన్‌కు తక్కువ స్పందన చూపినపుడు ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. కండరాలు, కాలేయం, కొవ్వు లాంటి శరీర కణజాలాలు ఇన్సులిన్‌కు స్పందించనపుడు, రక్తంలో కణాల్లోకి సులభంగా గ్లూకోజ్ చేరడం జరుగదు. దీని వల్ల క్లోమ గ్రంథి (ప్యాంక్రియాస్) అదనంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూ చివరకు ఆ హార్మోన్ సరిపోక రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగి టైప్ – 2 మధుమేహం బయట పడుతుంది. ఇలాంటి అవాంఛనీయ పరిస్థితిని "ఇన్సులిన్ నిరోధకత (ఇన్సులిన్ రెసిస్టెన్స్)" అని, ఇది ఒక ప్రమాదకర జీవక్రియ రుగ్మతగా మారుతుంది. దీనినే "జీవక్రియ ఆరోగ్య సంక్షోభం (మెటబోలిక్ హెల్త్ క్రయసిస్)" అని పిలుస్తున్నాం. ఈ రుగ్మత వల్ల నిద్రలేమి, అలసట, బలహీనత, అధిక దాహం, , ఏకాగ్రత లోపం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు, ఆకలి పెరగడం లాంటి లక్షణాలు అధికంగా కనిపిస్తాయి. ఈ విధమైన జీవక్రియ సంక్షోభం ఫలితంగా డయాబెటిస్‌తో పాటు ఊబకాయం (ఒబేసిటీ), గుండె జబ్బులు, స్త్రీలో హార్మోన్ల అసమతుల్యత, కాలేయ వ్యాధి (నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్) లాంటి ప్రాణాంతక అనారోగ్యాలు కలుగుతాయి. అధిక బరువు ఉండడం, కాలేయం/బొడ్డు కొవ్వు పెరగడం, శారీరక శ్రమ లేకపోవడం, నిష్క్రియాత్మక జీవన శైలి అలవడడం, అధిక మానసిక ఒత్తిడి గుప్పిట్లో చిక్కడం లాంటి కారణాల వల్ల జీవక్రియ ఆరోగ్య సంక్షోభానికి లేదా ఇన్సులిన్ నిరోధకతకు దారి తీస్తుంది. ఇన్సులిన్ నిరోధకత నివారణకు ప్యాకెట్ ప్రాసెస్డ్ ఫుడ్స్, నిలువ ఉంచిన ఆహారం, జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, కృత్రిమ చక్కెరలు, తీపి పాల ఉత్పత్తులు, రుచి కలిగిన పెరుగు, వేపుడు ఆహారం, చక్కెర పానీయాలకు దూరంగా చక్కటి ఆరోగ్యకర ఆహార అలవాట్లను పాటించాలి. ప్రతి రోజు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలి. శరీర బరువును తగ్గించుకోవడం, మానసిక ఒత్తిడికి ఆస్కారం ఇవ్వకపోవడం, నిద్రకు తగిన సమయం కేటాయించడం లాంటి జీవనశైలి మార్పులను పాటించాలి. ఆకు కూరలు, తృణధాన్యాలు, చిక్కుళ్ళు, కొవ్వు చేపలు, తగినంత ప్రోటీన్ ఆహారం, దాల్చిన చెక్క, సుగంధ ద్రవ్యాలు తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. డిజిటల్ యుగపు యువత అసాధారణ జీవనశైలి, అవాంఛనీయ ఆహారపు అలవాట్లతో క్రమంగా జీవక్రియ ఆహార సంక్షోభం వైపు పయనిస్తున్నారు. దీని వల్ల తిరిగి కోలుకోలేని టైప్–2 మధుమేహం బారిన పడడం జరుగుతున్నది. ఈ విషయాల గంభీరతను దృష్టిలో పెట్టుకొని తమ తమ జీవనశైలిల్లో సకారాత్మక మార్పులు చేసుకుంటూ డయాబెటెస్‌కు దూరంగా ఆరోగ్యకర జీవితాలను అనుభవిద్దాం. జీవక్రియ సిండ్రోమ్ లేదా సంక్షోభానికి చరమ గీతం పాడుదాం.

## టీడీపీ వర్క్‌షాప్... కార్యకర్తల మధ్యలో
# కూర్చున్న చంద్రబాబు

నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా, తెలుగుదేశం పార్టీలో మాత్రం తాను ఒక సామాన్య కార్యకర్తనే అని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. అధికారిక హోదాలు, ప్రోటోకాల్ పక్కనపెట్టి, పార్టీ ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో ఆయన కార్యకర్తల మధ్యలో కూర్చుని నాయకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఆయన నిరాడంబరత అందరినీ ఆశ్చర్యపరిచింది, స్ఫూర్తినింపింది.

మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో 25 పార్లమెంట్ కమిటీల కోసం తెలుగుదేశం పార్టీ ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఒక్కో కమిటీ నుంచి 42 మంది చొప్పున మొత్తం 1,050 మంది సభ్యులు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ జరుగుతున్న వివిధ గదుల్లోకి స్వయంగా వెళ్లిన చంద్రబాబు, అక్కడి నాయకులు, కార్యకర్తల మధ్యలో కూర్చుని వారితో మమేకం అయ్యారు. మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నూతన పార్లమెంట్ అధ్యక్షులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతిలోనూ ఆయన సాధారణ సభ్యుడిలా హాజరై, నేతలు చెప్పే విషయాలను శ్రద్ధగా విన్నారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తమతో పాటు కూర్చోవడంతో అక్కడున్న నాయకులు, కార్యకర్తలు మొదట ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయన చూపిన చొరవ, నిబద్ధత తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని వారు అభిప్రాయపడ్డారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి 'కార్యకర్తే అధినేత' అనే సిద్ధాంతాన్ని నమ్ముతామని, దానికి అనుగుణంగానే తాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, నాలుగున్నర దశాబ్దాల ప్రయాణం, క్యాడర్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ఆయన నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్లాన్‌లపై కూడా సభ్యులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న నారా లోకేశ్ కూడా ప్రతి బృందం సభ్యులతోనూ ముచ్చటించారు. చంద్రబాబు తన హోదాను పక్కనపెట్టి సామాన్య కార్యకర్తగా ఒదిగిపోయిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ ఘటన పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

### పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. పార్టీ అనేది సొంతిల్లు వంటిదని, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిదని అభివర్ణించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన పార్లమెంట్ కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.

పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయానికి తగిన సమయం కేటాయించాలని లోకేశ్ సూచించారు. "పార్టీ మన సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. చంద్రబాబు గారికి ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికి ఒకసారి పార్టీ ఆఫీసుకు వచ్చి కార్యకర్తలను కలుస్తున్నారు, శిక్షణ కార్యక్రమాలకు హాజరవుతున్నారు" అని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. కేంద్ర సహకారంతోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగామని, అమరావతి, పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

**అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం**

పార్టీ నాయకులు చిన్న చిన్న అలకలు వీడి ఐక్యంగా పనిచేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు అలకల వల్ల మనమే నష్టపోతాం. ఏదైనా సమస్య ఉంటే పార్టీలోనే పోరాడాలి" అని హితవు పలికారు. కనీసం 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగితేనే రాష్ట్రాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోగలమని పవన్ కల్యాణ్ కూడా చెప్పారని గుర్తుచేశారు. కూటమిలో చిన్న చిన్న సమస్యలు సహజమని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగాలన్నారు. మన మధ్య విభేదాలు సృష్టించడానికి వైసీపీ ప్రయత్నిస్తుందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# పనితీరు బాగోకపోతే పదవులు ఊడతాయి

- మొదటి పేజీ తరువాయి

చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. "ప్రజల భూముల పట్టాదారు పాసుపుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై కూడా వాళ్ల ఫొటోలు ముద్రించుకున్నారు. చరిత్రలో ఎప్పుడైనా ఇలా జరిగిందా? ప్రజల ఆస్తుల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. అందుకే ఆ లోపభూయిష్టమైన చట్టాన్ని రద్దు చేశాం. ఏడాదిలోగా మళ్లీ సర్వేలు చేసి, ఎలాంటి సమస్యలు లేని పట్టాదారు పుస్తకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి విషయంలో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, ఇప్పుడు మళ్లీ తాము రాజధానికి జీవం పోశామని అన్నారు. అమరావతే ఏకైక రాజధాని అని స్పష్టం చేస్తూనే, అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ ధ్యేయమని, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు. భోగాపురం విమానాశ్రయంలో 500 ఎకరాలు కొట్టేయాలని చూశారని, పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని ఎద్దేవా చేశారు.

**కార్యకర్తే అధినేత.. వారికి అండగా ఉండాలి**

పార్టీలో కార్యకర్తే అధినేత అని, వారికి న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా ఉంటుందని చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, పసుపు జెండా కోసం రక్తం చిందించారని గుర్తుచేశారు. "ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలి. నాయకులెవరూ కేడర్‌ను విస్మరించవద్దు. వారితో నిరంతరం అనుసంధానమై ఉండాలి" అని ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "మనం చేసే పనులు ఎంత ముఖ్యమో, మనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టడం కూడా అంతే ముఖ్యం. సోషల్ మీడియాలోనే కాదు, మౌత్ టు మౌత్ పబ్లిసిటీతో ప్రజలకు వాస్తవాలు వివరించాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సూపర్ 6 హామీలను సూపర్ హిట్ చేశామని, డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల భర్తీతో పాటు రోడ్ల మరమ్మతులు వేగవంతం చేశామని వివరించారు. రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కూటమి గెలిచేలా ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని కోరారు.

## ఢిల్లీలో చారిత్రక ఘట్టం.. భారత్-ఈయూ
# 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఖరారు

భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఖరారైంది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, రత్నాలు, లెదర్ వంటి రంగాలకు ఇది భారీ ఊతాన్ని ఇవ్వనుంది. అదే సమయంలో యూరప్ కార్లు, యంత్ర పరికరాలకు భారత మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం అవుతుంది. "ఈరోజు యూరప్, భారత్ చరిత్ర సృష్టిస్తున్నాయి. మేం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'ను ముగించాం. ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూర్చేలా 200 కోట్ల మంది ప్రజలతో స్వేచ్ఛా వాణిజ్య క్షేత్రాన్ని సృష్టించాం" అని ఉర్సులా 'ఎక్స్' వేదికగా తెలిపారు.

ఈ ఒప్పందం రెండు ప్రపంచ దిగ్గజాల మధ్య భాగస్వామ్యానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర ప్రాంతాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని చూస్తున్న ఐరోపాకు ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

# మేము సూపర్‌పవర్‌గా మారాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిందే

భారత పర్యటనలో ఉన్న కెనడా ఇంధన, సహజ వనరుల మంత్రి టిమ్ హాడ్గ్‌సన్ ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా ఎదుగతోందని, ఈ నేపథ్యంలో ఇంధన రంగంలో కెనడా అగ్రగామిగా నిలవాలంటే భారత్‌తో వ్యాపారం చేయడం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. గోవాలో జరుగుతున్న భారత ఇంధన వారోత్సవాలకు కెనడా మంత్రి టిమ్ హాడ్గ్‌సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇరు దేశాల ఇంధన సహకారానికి ఈ వారోత్సవాలు ఒక మంచి వేదికని అన్నారు. భారత్, కెనడా మధ్య వాణిజ్య సంబంధాలను, ఇంధన వ్యాపారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. చమురు, గ్యాస్ వాణిజ్యాన్ని విస్తరించడానికి ఒట్టావా నుంచి భారత్‌కు ముడిచమురు, పెట్రోలియం, సహజ వాయువులను రవాణా చేయడానికి కెనడా సంసిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అంతకుముందు టిమ్ హాడ్గ్‌సన్ 'ఎక్స్' వేదికగా తన భారత పర్యటన గురించి స్పందిస్తూ, భారత్‌లో జరుగుతున్న ఇంధన వారోత్సవాల్లో పాల్గొనడం తన తొలి పర్యటన అని పేర్కొన్నారు. కాగా, వాణిజ్యం, కీలక ఖనిజాలు, ఇంధనం తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించే దిశగా భారత్, కెనడా అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. కెనడా వాణిజ్య మంత్రితో చర్చల అనంతరం భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య పలు వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. హైడ్రోజన్, బయో ఇంధనాలు, బ్యాటరీ నిల్వ, కీలకమైన ఖనిజాలు, విద్యుత్ వ్యవస్థలు, ఇంధన పరిశ్రమలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు. 2050 నాటికి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో భారత్ వాటా 30 శాతం నుంచి 35 శాతానికి పెరుగుతుందని అంచనా వేయగా, తద్వారా భారత్ మూడవ అతిపెద్ద ఇంధన మార్కెట్‌గా అవతరిస్తుందని ఆయన అన్నారు.

# ముగిసిన హల్వా వేడుక...

- మొదటి పేజీ తరువాయి

రహస్య సమాచారం బయటకు పొక్కకుండా ఉండేందుకు దశాబ్దాలుగా ఈ కఠిన నిబంధనను పాటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌదరి అధికారులకు హల్వాను వడ్డించి, శుభాకాంక్షలు తెలిపారు. హల్వా వేడుక అనంతరం నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రెస్‌ను సందర్శించారు. అక్కడ బడ్జెట్ పత్రాల ముద్రణకు సంబంధించిన తుది ఏర్పాట్లను సమీక్షించారు. బడ్జెట్ రూపకల్పన, ముద్రణ పనుల్లో నిమగ్నమైన సిబ్బందికి, అధికారుల బృందానికి ఆమె ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ విభాగాల కార్యదర్శులు, బడ్జెట్ తయారీ ప్రక్రియతో సంబంధం ఉన్న ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు**

గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న విధానాన్ని కొనసాగిస్తూ, ఈసారి కూడా బడ్జెట్ పత్రాలన్నీ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్), పద్దుల కేటాయింపులు (డిమాండ్ ఫర్ గ్రాంట్స్), ఆర్థిక బిల్లు వంటి కీలక పత్రాలన్నీ 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'

ద్వారా లభిస్తాయి. పార్లమెంటు సభ్యులు, సాధారణ ప్రజలు ఈ యాప్ ద్వారా బడ్జెట్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లపై అందుబాటులో ఉంది. అలాగే, ఱఅఱఱబఎబఎస్త్రవ్.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా పత్రాలను యాక్సెస్ చేయవచ్చు. అయితే, ఫిబ్రవరి 1న పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే ఈ పత్రాలు యాప్‌లో, వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# జోగి రమేశ్ ను కలిసిన కేతిరెడ్డి... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

"జోగి రమేశ్ ను కలిసేందుకు ఆసుపత్రికి వెళ్లిన కుటుంబ సభ్యులపైనా కేసు పెట్టారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మర్డర్లు చేసిన వారిపై కేసు పెట్టడం లేదు. కోడిని, గొర్రెలను కోసిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. అక్రమంగా జైళ్లకు పంపిస్తే రెట్టించిన ఉత్సాహంతో మావాళ్లు పనిచేస్తారు. కూటమి ప్రభుత్వం తప్పిదాలపై జోగి రమేశ్ పోరాటం చేస్తూనే ఉంటారు" అని కేతిరెడ్డి అన్నారు. "ధర్మవరంలో 70 శాతం కల్తీ మద్యం దొరుకుతోంది. కల్తీ మద్యం తయారు చేసేది నీ జిల్లా నుంచే చంద్రబాబు. బెల్టుషాపులు లేకుండా చేస్తానన్నావ్. కానీ ఇప్పుడు ఊరికి నాలుగు బెల్టు షాపులు ఉన్నాయి. వేలంపాటలో బెల్ట్ షాపులు పాడుకుంటున్నారు. గిట్టుబాటు కావడం కోసం కల్తీ మద్యం అమ్ముతున్నారు. కొన్ని రోజుల క్రితం కడప జిల్లాలో ఇద్దరు చనిపోయారు. మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ కింద తనపై ఉన్న కేసును కొట్టేయించుకోవాలని చంద్రబాబు చూస్తున్నాడు. చంద్రబాబుపై ఉన్న కేసులను మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని ఎలా తొలగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. "చట్టం అందరికీ ఒకటే. కేసులు తీసేయించుకోవాలని చూస్తున్న ప్రయత్నంపై అప్పీల్‌కు వెళతాం. మద్యం సీసాలపై క్యూఆర్ కోడ్ మేం అధికారంలో ఉన్నప్పుడే తెచ్చాం. మంచి మద్యం ఇస్తానని చంద్రబాబు చెబితే అందరూ ఈలలు వేశారు. మంచి విద్య, వైద్యం ఇస్తామని జగన్ చెప్పితే ఎవరూ చప్పట్లు కొట్టలేదు. నేను ఇది చేశానని చెప్పి గడప గడపకు వెళ్లాలంటే ధైర్యం కావాలి. జగన్ ఎమ్మెల్యేలందరినీ ప్రజల ఇళ్ల వద్దకు పంపించారు. నాపై ఆరోపణలకు ఎందుకు ఆధారాలు చూపలేకపోతున్నారు. చేతనైతే వాటిపై చర్యలు తీసుకోండి" అని సవాల్ విసిరారు. "తిరుపతి లడ్డూలో పందికొవ్వు కలిపారని సీఎం, డిప్యూటీ సీఎం ప్రచారం చేశారు. ఈ రోజు లడ్డూలో అలాంటిదేమీ లేదని తేలింది. తాము ఒకటి చేయాలనుకుంటే మరొకటి జరిగిందని కూటమి నేతలు బాధపడుతున్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేసేవాడు హిందూమతాన్ని కాపాడతాడా? నకిలీ మద్యం విషయంలో తప్పుడు ఆధారాలతో బురదజల్లారు. దీనిపై లీగల్‌గా ఫైట్ చేస్తాం. మమ్మల్ని ఇబ్బంది పెట్టినవారిని ఎవరినీ వదలం" అని హెచ్చరించారు.

# పడిపోతున్న డాలర్.. నిలకడగా రూపాయి

ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో తీవ్ర ఒడుదొడు కులు కొనసాగుతున్నాయి. ప్రధాన కరెన్సీల తో పోలిస్తే అమెరికా డాలర్ బలహీనపడు తుండగా, భారత రూపాయి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. డాలర్ బలహీనత కారణంగా భారత్‌లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మంగళవారం విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా డాలర్ విలువ పడిపోతోందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ సుమారు రూ.90 వద్ద నిలకడగా ఉందని, స్వల్పకాలంలో ఇదే స్థాయిలో కన్సాలిడేట్ కావొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపింది. భారత్ నికర దిగుమతిదారుగా ఉండటం రూపాయిపై భారం మోపుతున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులకు అవకాశాలు మెరుగుపడటం మద్దతుగా నిలుస్తుందని వివరించింది. గత 18 నెలలుగా భారత ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థలు నికర అమ్మకందారులుగా ఉన్నాయి. దీంతో పలు రంగాల్లో షేర్ల విలువ ఆకర్షణీయంగా మారింది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే, డాలర్‌పై రాబడి తగ్గి, భారత్ వంటి వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. "బలహీనపడిన డాలర్, వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడుల మళ్లింపు వంటివి అవకాశాలను, అదే సమయంలో నష్టభయాలను కూడా సృష్టిస్తున్నాయి. భారత్‌లో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విదేశీ పెట్టుబడులు కొనసాగితే, ప్రపంచ ఒడుదొడుకులు ఉన్నప్పటికీ రూపాయి ప్రస్తుత స్థాయిలోనే కొనసాగవచ్చు" అని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ సేల్స్ హెడ్ పరాగ్ మోరే వివరించారు. 2025 ప్రారంభం నుంచి డాలర్ ఇండెక్స్ దాదాపు 9 శాతం పడిపోయి 98.60 వద్ద ఉంది. అయితే, సముద్ర రవాణా మార్గాలకు అంతరాయాలు లేదా ముడిచమురు సరఫరాలో సమస్యలు తలెత్తితే స్వల్పకాలంలో డాలర్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి హెడ్జింగ్ వ్యూహాలు పాటించడం మంచిదని నివేదిక సూచించింది.

## దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె...
# స్తంభించిన సేవలు

వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం సమ్మెకు దిగారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు జరిగిన ఈ సమ్మెతో బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కు క్లియరెన్సులు వంటి రోజువారీ లావాదేవీలు నిలిచిపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేశంలోని దాదాపు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. గుజరాత్‌లోని వడోదర, పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్, ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ సహా అనేక నగరాల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఐదు రోజుల పని విధానం కోసం ప్రభుత్వానికి చాలాసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేకపోవడంతో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. "ఈరోజు సమ్మెలో దేశవ్యాప్తంగా 8 లక్షల మందికి పైగా ఉద్యోగులు పాల్గొంటున్నారు. 2015 నుంచి మా డిమాండ్ పెండింగ్‌లోనే ఉంది. ఎల్ఐసీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే వారానికి 5 రోజుల పనివిధానం అమలవుతోంది. బ్యాంకుల్లోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు" అని ఓ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఆరు నెలల్లోనే 5 రోజుల పనిదినాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ రెండేళ్లు గడిచినా ఆ హామీ నెరవేరలేదని పాట్నాలో ఉద్యోగులు తెలిపారు. "ఆర్‌బీఐ, నాబార్డ్, సెబీ వంటి సంస్థలన్నీ 5 రోజులే పనిచేస్తున్నాయి. మాకు మాత్రం ఎందుకు అమలు చేయడం లేదు?" అని వారు ప్రశ్నించారు. యూపీలోని ఘాజీపూర్ జిల్లాలో దాదాపు 250 బ్యాంకులకు చెందిన 10,000 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో సుమారు రూ.150 కోట్ల విలువైన లావాదేవీలు నిలిచిపోయాయి. ప్రభుత్వ హామీ నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి.

## ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...
# షర్మిల ఆహ్వానానికి గ్రీన్ సిగ్నల్

ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని ఆమె చేసిన ఆహ్వానానికి రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారు. ఏపీ పర్యటనకు వస్తానని, పార్టీ పోరాటంలో భాగస్వామ్యం అవుతానని ఆయన హామీ ఇచ్చినట్టు షర్మిల తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని 10 జనపథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా షర్మిల రాహుల్‌ను కోరారు. ఇందుకు రాహుల్ అంగీకరించారని, త్వరలోనే ఏపీకి వస్తానని మాట ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే నెల 2వ తేదీతో ఉపాధి హామీ పథకం ప్రారంభమై 20 ఏళ్లు పూర్తికానుంది. ఈ నేపథ్యంలో, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు షర్మిల వివరించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల్ని నిర్దేశించుకోవాలి -మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జనవరి 27**

విద్యార్థులు తమ విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం నాడు పొదిలి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు వీలైనంత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా తమ తల్లితండ్రుల ఆశలు, ఆశయాలను సఫలం చేయాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి సూచించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# అభివృద్ధి పథంలో దూసుకు పోతున్న గిద్దలూరు మున్సిపాలిటీ

### ఎమ్మెల్యే అశోక్రెడ్డి దిశానిర్దేశం... కమిషనర్ రమణబాబు ఆచరణ...!

### మున్సిపాలిటీ పరిధిలో ఏ వార్డులో చూచిన అబివృద్ధి పనులే, శివారు ప్రాంతాల్లో సైతం

### ఆదర్శ మున్సిపాలిటీగా గిద్దలూరు ను తీర్చిదిద్దటమే మా లక్ష్యం -కమీషనర్ ఇవి రమణ బాబు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27**

గిద్దలూరు మున్సిపాలిటీలో అభివృద్ధి ఇక మాటలకే పరిమితం కాదని చేతల తో పనియని స్పష్టమైంది. ఎమ్మెల్యే అశోక్రెడ్డి ఇచ్చిన స్పష్టమైన ప్రోత్సాహం మున్సిపల్ కమిషనర్ రమణబాబు చూపిస్తున్న వేగవంతంగా అమలు చేయటంతో గిద్దలూరు పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. రాజకీయ సంకల్పం కాగితాలకే పరిమితమైతే అభివృద్ధి నినాదంగానే మిగులుతుందని. అదే రాజకీయ సంకల్పం – – పరిపాలనా కర్తవ్యనిష్ఠ కలిసినప్పుడు అభివృద్ధి ఎలా ముందుకు సాగుతుందో గిద్దలూరు మున్సిపాలిటీ స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది.సంకల్పం పరిపాలనా ఆచరణతో కలిసినప్పుడు మాత్రమే ప్రజలకు స్పష్టమైన ఫలితాలు కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి గిద్దలూరు మున్సిపాలిటీలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ సత్యాన్ని మరోసారి రుజువు చేస్తున్నాయి. ఎమ్మెల్యే అశోక్రెడ్డి ఇచ్చిన స్పష్టమైన దిశానిర్దేశం, మున్సిపల్ కమిషనర్ రమణబాబు చూపిస్తున్న కార్యాచరణాత్మక కఠినతతో గిద్దలూరు పట్టణం అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతోంది. మున్సిపల్ కమిషనర్ రమణబాబు పర్యవేక్షణలో 15వ ఆర్థిక సంఘం,ఎల్ ఆర్ ఎస్ నిధులతో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసుకుని ఎన్నాళ్ళుగానో పెండింగ్లో ఉన్న మౌలిక సదుపాయాల పనులు ఇప్పుడు కదలికలోకి రావడం... మాటలకు, పనులకు మధ్య తేడా ఉందని స్పష్టమైంది. దాదాపు 5 కోట్ల రూపాయల నిధులతో పట్టణంలోని పలు కాలనీలలో పూర్తి య్యాయి.3 లక్షల రూపాయలతో 1వ వార్డు పరిధిలోని ఆర్.టి.సి. డిపో దగ్గర 165 యమ్.యమ్. డయా బోరు 7.50 హెచ్.పి. మోటారు ఏర్పాటు,17 లక్షల రూపాయల నిధులతో 1వ వార్డు పరిధిలోని శ్రీనివాస నగర్ యందు సిమెంట్ రోడ్డు నిర్మించుట,4.50 రూపాయాలతో ఆర్.టి.సి. డిపో ఏరియా పైప్ లైన్ ఏర్పాటు.,3లక్షల 50 వేలతో 2 వార్డు నరిసింహ స్వామి మెట్లు వద్ద 165 యమ్ యమ్ డయా ఏర్పాటు, 3లక్షల రూపాయాలతో 3 వార్డు క్లబ్ రోడ్డు నందు 165 యమ్ యమ్ డయా ఏర్పాటు,20 లక్షల రూపాయల



నిధులతో 3 వార్డు లో సిమెంట్ రోడ్డు,9 లక్షల రూపాయల నిధులతో 4 వార్డులో సిమెంట్ రోడ్డు,10 లక్షల రూపాయల నిధులతో 6 వార్డులో మోటర్ పైప్ లైన్లు,రోడ్లు నిర్మాణం నిర్మాణం,37 లక్షల రూపాయల నిధులతో 07 వార్డులో సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణం,9 లక్షల రూపాయల నిధులతో 08 వార్డులో రోడ్లు , కల్వర్టు నిర్మాణం,14.63 రూపాయల నిధులతో 09 వార్డులో రోడ్లు డ్రైన్స్ నిర్మాణం,8 లక్షల రూపాయలతో 10 వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణం.20 లక్షల రూపాయలతో 11 వార్డులో డ్రైన్ నిర్మాణం, 13 లక్షల రూపాయల నిధులతో 13 వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణం,దాదాపు 35 లక్షల రూపాయల నిధులతో లక్షల రూపాయల నిధులతో 14 వార్డులో డ్రైన్స్ రోడ్లు , మోటర్ పైప్ లైన్లు నిర్మాణం,15 లక్షల రూపాయల నిధులతో 15 వార్డులో మోటర్ ఏర్పాటు,82.5 లక్షల రూపాయల నిధులతో 16 వార్డులో మోటర్ కనెక్షన్ కల్వర్టు పైప్ లైన్లు ఏర్పాటు,32 లక్షల రూపాయల నిధులతో 17 వార్డులో డ్రైనేజీ రోడ్లు నిర్మాణం ,3.50 రూపాయల నిధులతో 18 వార్డులో మోటర్,,ఏర్పాటు,13.5 లక్షల రూపాయల నిధులతో 19 వార్డులో పైప్ లైన్లు మోటర్ పైప్ లైన్లు ఏర్పాటు,20.6 లక్షల రూపాయల తో 20 వార్డులో రోడ్లు డ్రైన్స్ బోర్ నిర్మాణం,1 నుంచి 20 వార్డు వరకు బోర్ వెల్స్ కొరకు 16 లక్షల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయి .రమణబాబు స్వయంగా పలు ప్రాంతాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. రాబోయే వేసవి లో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.అంతేకాక నిత్యం పారిశుధ్య పరివేక్షణ చర్యలు చేపట్టుతున్నామన్నారు.మౌలిక వసతలు నిర్విరామ నిరంతర పరివేక్షణ కొనసాగుతోందని. ఫిబ్రవరిలో 3 కోట్ల రూపాయల నిధులతో త్వరలో ఎమ్మెల్యే శంకుస్థాపన చెప్పినట్లు తెలుస్తోంది పట్టణ శివారు ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పదంలో నగరం రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు ప్రారంభమవడంతో ప్రజలలో హర్షం వ్యక్తం చేస్తున్నారు ."స్వచ్ఛమైన, సౌకర్యవంతమైన గిద్దలూరు మా లక్ష్యం. పట్టణ అభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యవసరం" అని మున్సిపల్ కమిషనర్ రమణబాబు వెల్లడించారు.




## అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలి

### – జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

### – మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 27**

క్షేత్రస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించడంలో ఎంపీడీవోలే తనకు కళ్ళు, చెవులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల స్థాయి అధికారులు వారంలో కనీసం మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి చేపట్టిన పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీడీవోలే నోడల్ ఆఫీసర్లు అని ఆయన చెప్పారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడంపై దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో తాగునీటికి సమస్యలు తలెత్తకుండా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. ఉగాది రోజున గృహప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినందున లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న ' వన్ ఆఫీసర్ – వన్ ఇన్స్టిట్యూట్ ' కార్యక్రమంలో అధికారులు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చెప్పారు. సామాజిక బాధ్యతతోనూ పనిచేయాలన్నారు. హాస్టళ్ళు, పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచడానికి చొరవ తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించేలా ' అక్షర ఆంధ్ర ' కార్యక్రమంలో నమోదు పెంచేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం అమలు చేస్తున్న వందరోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. విద్యార్థుల పట్ల టీచర్లు అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి అన్ని బాలికల పాఠశాలలు, హాస్టళ్ళలో టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుధ్యంలో నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. అటవీ భూములు, మడ అడవులు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. ' మీకోసం ' అర్జీల పరిష్కారంలో నాణ్యత కీలకమని, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా వీటిని పరిష్కరించాలని ఆయన పునరుద్ఘాటించారు. ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల కోసం అవసరమైన స్థలాలను త్వరగా గుర్తించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అర్జీలపై ప్రత్యేక దృష్టి

### సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 27**

రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసువడంతో పాటు ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం రెవెన్యూ క్లినిక్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఎక్స్టెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ అండ్ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారుసమస్య పరిష్కారం కాని యెడల ఎందువలన సమస్య పరిష్కారం కాలేదో సంబంధిత అర్జీదారునికి అర్థమైలా వివరించేలా చూడాలన్నారు. జిల్లాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రెవిన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ఓఆర్ పట్టాల సమస్యల పరిష్కారం, ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిడి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంటూరి ధన దాహానికి సహజవనరులు కూడా సరిపోవడం లేదు

### -జడ్పిటిసి పొలాలకు దిక్కు లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి...? -బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 27**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు ధన దాహానికి , మట్టి, గ్రావెల్,ఇసుక,సహజ వనరులు దోపిడీ చాలటం లేదు అని , ఇక మనుషుల రక్తం పీల్చడమే మిగిలి ఉందని, ఈ విషయం లో కందుకూరు ఎమ్మెల్యే రాష్ట్ర స్థాయి ఘనత సాధించారు అని వైకాపా కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి , మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ విమర్శించారు. లింగసముద్రం మండలంలోని పెద్ద పవని లో జడ్పీటీసీ సభ్యురాలు డా. నళిని పద్మ కు చెందిన 6 ఎకరాల పొలంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలోని టిడిపి గ్రావెల్ మాఫియా తవ్వకాలు చేపట్టిన నేపథ్యంలో మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని ఆయన జడ్పీటీసీ నళిని పద్మ, వైస్సార్సీపీ నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు. వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో త్రవ్వకాలు జరుపుతున్న ప్రాంతాన్ని పరిశీలించి విస్మయం వ్యక్తం చేసారు. కూటమి పాలనలో సహజ వనరులను ఎలా దోచుకుంటున్నారో, అవినీతి, కందుకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే వారి అనుచరుల దాష్టికానికి ఈ ఘటన ఉదాహరణ అని అన్నారు. సాక్షాత్తు ఒక జడ్పీటీసి, ప్రజా ప్రతినిధి అయిన వీరి భూమికే రక్షణ లేకపోతే మరి సామాన్యుల పరిస్థితి ఏమిటి అని బుర్రా అన్నారు. డాక్టర్ వృత్తి లో వుంది ప్రజా సేవ చెయ్యడానికి రాజకీయాల్లోకి వచ్చిన మహిళ పట్ల ఈ విధంగా ఎమ్మెల్యే ప్రవర్తించడం దారుణం అన్నారు. మట్టి మాఫియా ఆగడాలు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా స్పందన శూన్యం అని వాపోయారు. స్థలం ఎవరిదీ అయినా మట్టి మాఫియా ఇలా దోచుకోవడం అందుకు అధికారులు వత్తాసు పలకడం దారుణం అన్నారు .జడ్పీటీసీ కు చెందిన స్థలంలో వున్న చెట్లు, సహజ వనరులను ధ్వంసం చేసారు అని, ఇలాంటి దారుణమైన పరిస్థితి ఇంతకుముందు ఎప్పుడు లేదని, కార్యకర్తలను క్రమశిక్షణ లో పెడతా అన్న బాబు మాట ఇదేనా, మీ కార్యకర్తల నాయకుల క్రమశిక్షణ అని బుర్రా విమర్శించారు. టిడిపిలో చేరలేదని, వైస్ జగన్ కు అండగా వున్నారు అన్న కక్షతో ఇలాంటి పనులు చేస్తే ప్రజలు సహించరు అని, అన్ని ప్రజలు గమనిస్తున్నారు అని అయన అన్నారు. గత మూడు రోజులుగా నళిని పద్మ కు చెందిన పొలంలో జెసిబి లు ట్రాక్టర్లు తో మట్టిని తరలిస్తున్నా ఆధారాలు ఇచ్చినా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గం మొత్తం ఇలాంటి పరిస్థితి దాపురించింది అని విమర్శించారు. ప్రాజెక్ట్ లు, పరిశ్రమలకు బినామీ రూపం లో మట్టి, ఇసుక తరలించి కోట్లు వెనకేసుకోవాలన్న ఎమ్మెల్యే ఆలోచన మంచిది కాదని ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గం ఆస్తులకు రక్షణ గా ఉండాలి కానీ ఇలా అక్రమార్కులకు వంత పాడటం సరి కాదన్నారు. టిడిపి కి చెందిన కరీముల్లా దీని వెనుక వున్నారని తెలుస్తుంది అన్నారు. ఈ సారి మట్టి తవ్విన వైస్సార్సీపీ కార్యకర్తల ఆస్తులు జోలికి వస్తే స్వయంగా నేనే రంగంలోకి దిగుతాను అని అయన హెచ్చరించారు . అధికారులు ఈ ఘటన పై స్పందించాలి అని, రెవిన్యూ, పోలీస్, విజిలెన్స్ అధికారులు స్థలాన్ని పరిశీలించి గ్రావెల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని బుర్రా డిమాండ్ చేసారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో బుర్రా మధుసూదన్ తో పాటు వైస్సార్సీపీ లింగసముద్రం జడ్పీటీసీ డా నళిని పద్మ , వైస్సార్సీపీ నాయకులు తోకల కొండయ్య, గంగిరెడ్డి, పెన్నా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అవగాహన పొలం పిలుస్తోంది కార్యక్రమం -ఏవో షేక్ మహమద్



పెన్ పవర్, కంభం జనవరి 27

రైతులు సాగు చేసిన పంటలను పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కంభం మండలంలోని తురిమెళ్ళ మదారపల్లి గ్రామాల్లో నిర్వహించారు. వ్యవసాయ అధికారి మహమ్మద్. ఈ సందర్భంగా గ్రామాల్లో సాగు చేసినపంట పొలాలను పరిశీలించారు . వేసవిలో చెరువు కింద వరి పంట సాగు చేసే రైతులు తప్పనిసరిగా జింక్ సల్ఫేట్ ఎకరానికి 20 కేజీలు వేసుకోవాలని అలాగే కాలీ బాటలు ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు తీసుకొని వరి నాట్లు నాటాలని సూచించారు. పంటలకు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రెవిన్యూ శాఖలో ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించిన బైరెడ్డి, దారపనేని



పామూరు, పెన్ పవర్ జనవరి 27

పామూరు మండల రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందించిన పామూరు మండల తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ ఐ శ్రీరామ్ అజయ్ కుమార్ లను మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు పట్టు వస్త్రంతో సన్మానించి అభినందనలు తెలిపారు. రెవిన్యూ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా స్థాయిలో తొలిసారిగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల ప్రజలకు వివిధ సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ ఐ శ్రీరామ్ అజయ్ కుమార్ లకు జిల్లా అధికారులు వారికి ఉత్తమ పురస్కార అవార్డులు అందజేయడం హర్షించదగ్గ పరిణామం అని బైరెడ్డి, దారపనేని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని వారివురు ఆకాంక్షించారు. అదేవిధంగా పామూరు పట్టణ వీఆర్వో మండ్ల శ్రీనివాసులు, వీఆర్ఏ మెడ బలిమి రమేష్ లను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సురేష్ కు ప్రశంశా పత్రం



గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27

మార్కాపురంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం గిద్దలూరు అర్బన్ సిఐ కిఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ ని అధికారులు ఎంపిక చేశారు ఈసందర్భంగా సబ్ కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. గిద్దలూరు మండలంలో విధి నిర్వహణలో నిజాయితీ, పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకుగాను ఈ గుర్తింపు లభించింది. ఈ పురస్కారం ఆయన సేవలకు మరింత ప్రోత్సాహంగా నిలిచింధని ప్రజలు ప్రశంసించారు.

## పోలేరమ్మ దేవస్థానం చైర్మన్‌గా ముని శ్రీనివాసులు

పొదిలి, పెన్ పవర్, జనవరి 27,



పొదిలి పట్టణం లోని పోలేరమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గా ముని శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన దేవదాయ శాఖ కందుకూర్ డివిజన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పొదిలి దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న ముని శ్రీనివాసులు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి కూడా విశ్వాస పాత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలనే శ్రీనివాసులు ఉత్తమ టిడిపి కార్యకర్తగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని కూడా అందుకున్నారు. పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ గా నియమితులైన ముని శ్రీనివాసులు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు రాజకీయ కక్ష సాధింపే: డాక్టర్ అశోక్ కుమార్

### జైల్లో పిన్నెల్లి. రామకృష్ణారెడ్డిని పరామర్శించిన అద్దంకి వైఎస్సార్సీపీ సమన్వయకర్త

### ప్రభుత్వం మారితే మీ పరిస్థితి ఏంటని ప్రశ్నించిన అశోక్ కుమార్







అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 27:

రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలను అక్రమ కేసుల్లో ఇరికించారని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అశోక్ కుమార్. చింతలపూడి ధ్వజమెత్తారు. శనివారం నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్లో ఉన్న పిన్నెల్లి సోదరులను ఆయన ములాఖాత్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడిన అశోక్ కుమార్, ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సంబంధం లేని రెండు హత్య కేసులలో పిన్నెల్లి సోదరుల పేర్లను చేర్చి, వారిని అన్యాయంగా జైలుపాలు చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటికే చాలామందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపుల సంస్కృతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు, ఇప్పటికైనా ఈ కక్షపూరిత రాజకీయాలను మానుకోవాలి అని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, రానున్న కాలంలో ప్రభుత్వం మారితే తమ పరిస్థితి ఏంటని టీడీపీ నాయకులు ఇప్పుడే తలలు పట్టుకుంటున్నారని అశోక్ కుమార్ వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీపీ నేతలు మొండివాళ్లని, కష్టమైనా, నష్టమైన ధైర్యంగా భరిస్తారని, కానీ టీడీపీ నేతలు సుకుమారంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.

**'మన జైలు - మన మెట్టినిల్లు' కొత్త పథకంపై వ్యంగ్యాస్త్రాలు**

భవిష్యత్తులో టీడీపీ నేతలకు జైలు కష్టాలు తప్పవని పేర్కొంటూ ఆయన ఒక వినూత్న విమర్శ చేశారు. 2028 నాటికి టీడీపీ ప్రభుత్వం 'మన జైలు – మన మెట్టినిల్లు' అనే కొత్త పథకాన్ని రూపొందించుకోవాలి అని హితవు పలికారు. జైళ్లలో ఏసీలు పెట్టించుకోవడం, వ్యక్తిగత గదులను కట్టించుకోవడం వంటి పనులు ఇప్పుడే పూర్తి చేసుకుంటే మంచిది. లేదంటే 2029లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, జైలుకు వెళ్లే ఒక్కొక్క టీడీపీ నేతలకు కష్టంగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పిన్నెల్లి సోదరులకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -బుర్రా మధుసూదన్ యాదవ్





కందుకూరు పెన్ పవర్, జనవరి 27

కందుకూరు నియోజకవర్గం లో వైకాపా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గం సంస్థాగత నిర్మాణంలో భాగంగా మంగళవారం మాజీ శాసన సభ్యులు, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ స్థానిక పార్టీ కార్యాలయం లో పట్టణ నాయకులతో సమావేశమయ్యారు. కందుకూరు టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ ఆధ్వర్యంలో కందుకూరు టౌన్ పరిశీలకులు తోకల కొండయ్య పరివేక్షణ లో 2,3 4,5,6 8,9,10వవార్డు నాయకుల తో సమావేశం నిర్వహించి అనంతరం మాజీ శాసన సభ్యులు బుర్రా మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ త్వరితగతిగా వార్డు కమిటీలను పూర్తి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో ప్రతి వార్డులో కమిటీలు పూర్తి చేయాలని పార్టీకి పనిచేసిన వారికి అన్నివేళలా అండగా నేనుంటానని అలాగే పార్టీ కూడా పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యలో రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

### బాలికలు స్వీయరక్షణ కలిగిఉండాలి -సి ఐ, కే, అజయ్ కుమార్





ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 27

విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్దగా విని, చదివి మంచి మార్కులతో రాణించి పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సి ఐ, కే, అజయ్ కుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎస్ తిరుమల దేవి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్, పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటి వారి నుంచి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. ఆదేవిధం గా సైబర్ భద్రత నియమాలు గురించి వివరిస్తూ మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వల్ల సైబర్ క్రైమ్ లాంటి నేరాలు జరగడానికి అవకాశం ఉందని తెలిపారు.ప్రభుత్వ గుర్తింపు లేని యాప్స్, మొబైల్స్ వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. ప్రిన్సిపల్ ఎస్ తిరుమల దేవి ఉత్తమ ఎంఈఓ గా అవార్డు అందుకున్న ఎంఈఓ పెద్దింటి ఆంజనేయులును ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సేవలను కొనియాడారు.అలాగే ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపికైన డి మౌలాలి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి,ఆంజనేయులు, ఎంఈఓ 2 మల్లు నాయక్, ఎస్సై పి చౌడయ్య, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భాస్కర్ భరోసా..!

పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 27



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతానికి పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నేత గజ్వల్లి భాస్కర్ తనవంతు సహకారం అందిస్తున్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలకు అనుగుణంగా విద్యార్థులకు అండగా నిలిచే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఆ సమయంలో విద్యార్థులు అలసటకు లోనుకాకుండా, చదువుపై పూర్తి ఏకాగ్రతతో ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని భాస్కర్ అన్నారు. ఈ దిశగా ఆయన తన సొంత ఖర్చుతో 15 రోజుల పాటు సాయంత్రం వేళలలో విద్యార్థులందరికీ అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మంగళవారం విద్యార్థులకు శక్తినిచ్చే, వారికి ఎంతో ఇష్టమైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తని, వారు కష్టపడి చదివే సమయంలో వారికి అండగా నిలవడం సమాజ బాధ్యత అని అన్నారు.ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించిన ఆయన, మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 5,000 నగదు బహుమతి అందజేస్తానని ప్రకటించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల పట్ల సేవాభావంతో ముందుకు వచ్చిన గజ్వల్లి భాస్కర్ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రశంసించారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఆయన చేస్తున్న ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శమని ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఎడిసి గా షరీఫ్

పొదిలి, పెన్ పవం, జనవరి 27

స్థానిక ఆర్టీసీ డిపోలో ఎడిసి గా విధులు నిర్వర్తిస్తున్న ముల్లా షరీఫ్ కు ఉత్తమ అవార్డు లభించింది. విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరచినందుకు షరీఫ్ ఉత్తమ ఎడిసి అవార్డును దక్కించుకున్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు ఏ డి సి షరీఫ్ కు అవార్డు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన అంకితభావంతో విధులు నిర్వర్తించి, ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని డిపో మేనేజర్ శంకరరావు ఎడిసి షరీఫ్ కు సూచించారు.

## అల్లినగరం వీఆర్ఏ చలువాది రంగనాయకులు మృతి

### మృతదేహంపై పూలమాల చేసి నివాళులర్పించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి వీఆర్ఏ పివి రమణ, పలువురు వీఆర్వోలు వీఆర్ఏలు



కొమరోలు పెన్ పవర్ పెన్ జనవరి 27

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వీఆర్ఏ చలువాది రంగనాయకులు (67) మంగళవారం ఆయన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. రంగనాయకులు దాదాపు 40 సంవత్సరాలుగా ఆ గ్రామ తలారిగా వీఆర్ఏ గా పనిచేస్తున్నాడు .అప్పట్లో గ్రామ మునసబు, కరణం లకు సేవలందిస్తూ రెవెన్యూ పరంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ వచ్చారు. ప్రతిరోజు గ్రామ సచివాలయానికి వెళ్లి వీఆర్వో సూచన సలహాల మేరకు విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. కాగా రంగనాయకులు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందాడు. రంగనాయకులకు భార్య ,ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రంగనాయకులు మృతి చెందినట్లుగా వీఆర్వో పివి రమణ ద్వారా తెలుసుకున్న కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి అల్లినగరం గ్రామానికి వెళ్లి రంగనాయకులు మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు . రంగనాయకులు కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయం మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని తాసిల్దార్ తెలిపారు .

## పాత్రికేయుడు దాసు కృష్ణమూర్తి కి డిజేఎఫ్ నివాళులు



కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 27

నిష్పక్ష రాజకీయ వ్యాఖ్యలకు నిదర్శనంగా నిలిచిన అరుదైన రాజకీయ వ్యాఖ్యాత దాసు కృష్ణమూర్తి అని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. ఇటీవల మరణించిన ప్రముఖ పాత్రికేయుడు దాసు కృష్ణమూర్తి సంస్మరణ సభా కార్యక్రమం డెమోక్రటిక్ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవనంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు డాక్టర్ నూకతోటి రవికుమార్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ఇండియన్ ఎక్స్ప్రెస్ ఆంగ్ల దినపత్రికలో ప్రధాన ఉపసంపాదకునిగా చేరేముందు కృష్ణమూర్తి ది సెంటినెల్, ది డెక్కన్ క్రానికల్, ది డైలీ న్యూస్ వంటి నగర దినపత్రికలలో తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారన్నారు. పాత్రికేయవృత్తిలో కృష్ణమూర్తి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సంస్కరణ సభలో ఫోరం కన్వీనర్ బొడ్డు శ్రీనివాసరావు, డెమొక్రటిక్ జర్నలిస్ట్ సభ్యులు షేక్ నాసిర్, సురేంద్ర, తెల్లతోటి భరత్,కిరణ్, కుమార్, జైరావు,ఎలీషా,యోనా,సూరజ్, మురళి, ఏర్రజార్ల రమేష్, యూనిస్ భాష,జోగి శీను, సంతోష్,సతీష్, నరేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటా

## ప్రత్యర్థుల బెదిరింపులకు భయపడవద్దు -గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి.





**కొమరోలు పెన్ పవర్ జనవరి 27.**

గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి కార్యకర్తలకు తాను అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు .మంగళవారం కొమరోలు మండల వైసీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన నాగార్జున రెడ్డికి మండల వైసీపీ నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆయన పలు గ్రామాల నుంచి తరలివచ్చిన వైసీపీ గ్రామస్థాయి నేతలు కార్యకర్తలతో కరచాలనం చేస్తూ పరిచయం చేసుకున్నారు. కార్యకర్తల సమావేశం ముగిసిన అనంతరం నాగార్జున రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ ,సాధారణంగా ఎన్నికలలో ఓడిపోయిన పార్టీ మళ్లీ ఎన్నికలు జరిగే సమయానికి ఒక సంవత్సరం ముందు ప్రజల్లోకి రావడం సాధారణంగా జరుగుతూ ఉంటుందని అన్నారు.అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 సంవత్సరంలో లో జరిగిన ఎన్నికలలో కూటమినేతల మోసపు వాగ్దానాలను ప్రజలు నమ్మిన ఫలితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందవలసి వచ్చిందని, అయినప్పటికీ 40 శాతం ఓటు బ్యాంకుతో అతిపెద్ద పార్టీగా నిలిచిందనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే ఎన్నికలు జరిగిన ఏడాదిన్నర కాలం ముగియక ముందే వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నేతలు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి వచ్చారని తెలిపారు .వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ ప్రాంతానికి వెళ్లిన ఆ ప్రాంత ప్రజలు తండోపతండాలుగా తరలివస్తూ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం సంఘీభావం ప్రకటిస్తూ ఆత్మీయత, ఆదరణ చూపిస్తున్నారని తెలిపారు .రాష్ట్ర ప్రజల హృదయాలలో పదిలమైన స్థానం పొందిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి 2024లో ఎదురైన ఓటమి ఒక లెక్క కాదని అన్నారు. కూటమినేతల బెదిరింపులకు,అక్రమ కేసులకు, రెడ్ బుక్ రాజ్యాంగం అమలుకు, రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నేతలు కార్యకర్తలు భయపడరని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న వైసీపీ నేతలు కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లో తిరుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అందువల్ల వైసిపి కార్యకర్తలు కూటమి పార్టీల నేతల బెదిరింపులకు, ఒత్తిడిలకు ,అక్రమ కేసులకు భయపడవద్దని తాము కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ,అండగా ఉంటామని పేర్కొన్నారు. కూటమి పార్టీ 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ప్రతినెలా ఆర్థిక సహాయం, 50 సంవత్సరాలు వయసు నిండిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ మహిళలకు సామాజిక పెన్షన్లు మంజూరు, ఏడాదికి 20 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన, వాలంటీర్లకు 10,000 రూపాయల వేతనాలు, తదితర హామీలన్నీ అటకెక్కియాయని తెలిపారు. అంతేకాక విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆయన విమర్శించారు. కూటమినేతల మోసపు వాగ్దానాలను నమ్మి మోసపోయామని, అన్ని విధాలుగా ఆదుకుంటున్న జగనన్న దూరం చేసుకున్నామని ప్రజలు బాధపడుతూ ,రాబోవు సార్వత్రిక ఎన్నికలలో కూటమి నేతలకు తగిన విధంగా బుద్ధి చెప్పి ,మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకొనేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అందువల్ల రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలను మళ్లీ నమ్మి మోసపోయేందుకు సిద్ధంగా లేరని ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడంలో ఎలాంటి సందేహం లేదని అంటూ కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు .అనంతరం కుందూరు నాగార్జున రెడ్డి కొమరోలు లోని ప్రజా సంకల్ప సంకల్ప వేదిక కార్యాలయాన్ని సందర్శించి, ప్రజలకు అందిస్తున్న న్యాయపరమైన సేవలను అడిగి తెలుసుకుని హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాసంకల్ప వేదిక అధ్యక్షులు ,న్యాయవాది మదిరే రంగసాయిరెడ్డిని అభినందించారు.

ఆ కార్యక్రమాలలో కొమరోలు మండల వైసిపి పరిశీలకులు బేస్తవారిపేట మండల అధ్యక్షులు ఓసూరారెడ్డి, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని, తిరుపతి రాజు, జాజం వెంకట రమణ, జిల్లా వైసీపీ ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, మోహన్ రెడ్డి ,గోల్కొండ చాంద్ బాషా, అబ్దుల్ సుభాన్, రహమతుల్లా, బాదినేనిపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి, వైసీపీ నేతలు వాసుదేవ రెడ్డి, గుడిపాటి ప్రసాద్, సారే జనార్ధన్ నాయుడు, పలువురు సర్పంచులు ,మాజీ సర్పంచులు, తదితర వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి


## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జనవరి 27**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు. మంగళవారం నాడు మండలంలోని కంబాలపాడు, నంది పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి వారికి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి వాటిని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి మునిసిపల్ కమిషనర్ ను కలసిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు





**పొదిలి, పెన్ పవర్, జనవరి 27,**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఏ. మారుతీరావును ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలుసుకున్నారు. మంగళవారం నాడు స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ మారుతి రావును మర్యాదపూర్వకంగా కలసిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శాలువాతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ మారుతి రావు ను కలసిన వారిలో ఎంప్లాయిస్ యూనియన్ పొదిలి శాఖ గౌరవాధ్యక్షులు ముల్లా షరీఫ్, అధ్యక్షులు ఎండి బాజీ, కార్యదర్శి ఓబులేసు, నాయకులు దివాకర్, ఖాదర్ భాషా, బ్రహ్మయ్య, ఎం ఎస్ వాసు, కె.వి. రావు, షేక్ జిలాని తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో ప్రకాశం విద్యార్థుల పరిశోధనా ప్రతిభ

**కందుకూరు పెన్ పవర్, జనవరి 27**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ సదస్సులో తమ పరిశోధనా పత్రాన్ని ప్రజెంట్ చేసి కళాశాలకు గౌరవం తెచ్చారు. మెటావర్స్ 5.0 సుస్థిర తయారీపై నిర్వహించిన ఈ సదస్సును ఒడిశా రాష్ట్రం గునుపూర్లోని గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించింది.విద్యార్థులు సమర్పించిన పరిశోధనా పత్రం మెషిన్ లెర్నింగ్ ఆధారిత లోడ్--డిఫ్లెక్షన్ విశ్లేషణ--సింప్లీ సపోర్టెడ్ బీమ్ పై లీనియర్ రిగ్రెషన్ వినియోగం అనే అంశంపై ఉంది. ఈ పరిశోధన పత్ర రూపకల్పనలో ఎస్. అయేషా సిద్ధికా, బి. ఉషా రాణి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన వారు కాగా, కె. అమృత, జి. మోజెస్ కృపాకర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరిశోధనకు కళాశాల ఆర్ అండ్ డి విభాగం అధ్యాపకులు డా. ఎం. లక్ష్మణ్ రావు, డా. కె. సింగయ్య, కె. కోటయ్య మార్గదర్శకత్వం వహించారు.కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన ప్రదర్శించడం గర్వకారణమని తెలిపారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో




వారు సాధించిన విజయాలు కళాశాల విద్యా నాణ్యతను ప్రతిబింబి స్తాయని అన్నారు. ఇలాంటి విజయాలు మరింత మంది విద్యార్థులను పరిశోధన వైపు ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశోధనలో ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు. సాంకేతిక ఆధారిత పరిశోధనలు భవిష్యత్తు ఇంజినీరింగ్ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# 29 న నటసామ్రాట్ అక్కినేని వర్ధంతి వేడుకలు

## - ప్రముఖ గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి.. గజల్స్ గానామృతం





**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 27**

అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకల బ్రోచర్లు పి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఆవిష్కరించారు. అక్కినేని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల నుండి ఒంగోలులోని సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో ప్రముఖ గాయనీ గాయకులచే అక్కినేని నటించిన సినిమాల్లోని పాటలతో సినీ సంగీత విభావరి, గజల్ శ్రీనివాస్ చే గజల్స్ విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గజల్ గాయకుడు, ట్రిపుల్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ కి నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు-2026 అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, కాకతీయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ చందమామ హాస్పిటల్ డాక్టర్ కె. మురళీధర్ రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శిద్దా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, అక్కినేని కళాపరిషత్తు ఉపాధ్యక్షులు తొట్టెంపూడి కృపారావు పాల్గొన్నారు. అక్కినేని అభిమానులు, పాతపాటల ప్రియులు, ఘంటసాల మాస్టర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరావు వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# అంబవరం పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 27**



మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల స్పోర్ట్స్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలనే ఉద్దేశంతో అంబవరం కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ళ శ్యామల కుమారి మంగళవారం తమ సొంత నిధులతో రూ. 26 వేల విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్సులను 35 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్, పీఈటీ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రోత్సాహానికి ముందుకొచ్చిన దాత ముప్పాళ్ళ శ్యామల కుమారిని అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రీడా స్పూర్తిని పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు.క్రీడా దుస్తులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపరచుకొని పాఠశాలకే కాకుండా మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంతో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - విజయ భాస్కర్ రెడ్డికి ఉత్తమ సేవా ప్రశంస పత్రం



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27**

మార్కాపురం పట్టణంలో ఘనంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గిద్దలూరు మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న విజయ భాస్కర్ రెడ్డిను ఉత్తమ సేవలకు గాను సత్కరించారు.వ్యవసాయ రంగంలో రైతులకు విశిష్ట సేవలు అందిస్తూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో చూపిన నిబద్ధతకు గాను సబ్ కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా ఆయనకు ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయ భాస్కర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# ఉత్తమ సేవా అవార్డును అందుకున్న ఏబిసిడబ్ల్యూ హరిప్రసాద్ విశ్రాంత వార్డెన్ల సన్మానం



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27**

77 గణతంత్ర వేడుకల సందర్భంగా సోమవారం మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవాపురస్కారం అందుకున్న గిద్దలూరు ఏబిసిడబ్ల్యూఓ దమ్మాల హరిప్రసాద్ ను విశ్రాంత వార్డెన్లు మంగళవారం ఆయానకార్యలయంలో దుశ్శాలువ పులమాలతో ఘనంగా సత్కరించి , ప్రసాద్ సేవలను కొనియాడారు. విధి నిర్వహణ లో నిబద్ధత నీతి నిజాయితీగా బాధ్యతలు నిర్వహిస్తారని, పదోన్నతి పొందిన అనతికాలంలోనే అందరి మనస్సులు దోచుకుని , ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీనియర్ వార్డెన్ ఎస్ కొండయ్య, విశ్రాంత ఏబిసిడబ్ల్యూఓ సూరే సుబ్రమణ్యం, శీలం శివారెడ్డి , ఆర్ మల్లికార్జున రావు కొండయ్య , తదితరులు పాల్గొన్నారు.

# 10.వ తరగతి విద్యార్థులకు టెస్ట్ పేపర్లు పంపిణీ

## పంపిణీ చేస్తున్న యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ పిచ్చయ్య



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27**

10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను గిద్దలూరు పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులను ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయినీ బొగ్గు. భారతి కి మంగళవారం అందజేశారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్స్ ను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడి విద్యార్థులకు ఉపయుక్త కరంగా ఉంటుందని జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అన్నారు. తమ సంఘం సామాజిక స్పృహ కలిగి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ మెటీరియల్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయిని భారతి తన పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు మెటీరియల్స్ ను ఉచితంగా అందించిన జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్యకు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ కోటి

**పొదిలి, పెన్ పవర్, జనవరి 27**

స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కోటి కి ఉత్తమ అవార్డు లభించింది. పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఆయనకు అవార్డు దక్కింది. జిల్లా కేంద్రమైన మార్కాపురంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా కానిస్టేబుల్ కోటి పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ కోటిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.



## బైక్ అదుపు తప్పి యువకులకు తీవ్ర గాయాలు





**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 27**

పుల్లల చెరువు మండల కేంద్రంలో బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది.పుల్లల చెరువు మండలం గారపెంట గూడెంకు చెందిన తాటి సాంబయ్య, తాటి బైస్వామి పుల్లల చెరువు నుంచి గారపెంట గూడెం వైపు బైక్పై ప్రయాణిస్తుండగా, అకస్మాత్తుగా బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయారు.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర అంబులెన్స్కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించి గాయపడిన వారిని పుల్లల చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు.

## బ్యాంకులకు 4 రోజులపాటు వరుస సెలవులతో ఇబ్బందులు పడ్డ ఖాతాదారులు

### లావాదేవీలు నిలిచిపోయి, ఏటీఎంలో నగదు లేక తీవ్ర ఇబ్బందులకు గురైన ఖాతాదారులు




**కొమరోలు పెన్ పవర్ జనవరి 27**

బ్యాంకులు వరుసగా నాలుగు రోజులపాటు మూతపడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ఈనెల 24వ తేదీ నాలుగవ శనివారం బ్యాంకులకు సెలవు. తర్వాత రోజు ఆదివారం. మూడవరోజైన 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా బ్యాంకులకు సెలవు. దీనితో పాటు వారానికి ఐదు రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగులు ఈనెల 27వ తేదీన సమ్మె బాట పట్టారు. గతంలో ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని , అందుకు నిరసనగా దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సంఘం 27వ తేదీ సమ్మె కు పిలుపునిచ్చారు. ఆ మేరకు కొమరోలు లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు ,ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు 27వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు .ఆ కారణంగా ఈనెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజులపాటు మూతపడ్డాయి. దీనితో బ్యాంకు లావాదేవీలు నిలిచిపోవడంతో పాటు ఏటీఎంలో నగదు నిలువలు లేకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నాలుగు రోజులు అనంతరం 28వ తేదీ బుధవారం బ్యాంకులు తెరుకోనున్నాయి.

## ఉన్నం లక్ష్మినరసింహం కుమారులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



**వలేటివారిపాలెం, పెన్ పవర్ జనవరి 27**

వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు మాజీ సహకార బ్యాంక్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ ఉన్నం లక్ష్మి నరసింహం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళవారం పోకూరు గ్రామంలో వారి ఇంటికి వెళ్ళి వారి కుమారులు నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి మరియు ఉన్నం శరత్ కుమార్ ని పరామర్శించారు. అయన వెంట వలేటివారిపాలెం అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, తోకల కొండయ్య మరియు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి

**గిద్దలూరు పెన్‌పవర్ జనవరి 27**

రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో ఉంటున్న తెలుగుదేశం నాయకులు కంచర్ల బాలయ్య (106) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ " రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు వీరితో పాటు రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, మాజీ సర్పంచ్ కంచర్ల శంకరయ్య , రామ కోటయ్య , పాపిశెట్టి శ్రీనివాసులు , బాకీ శివ , యమా సుదీరామ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## 10వ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ అందచేసిన టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి..







**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27**

విద్యకు పెద్దపీట వేస్తూ, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు నూతన సంవత్సరం సందర్భంగా "పూలమాలలు, శాలువాలు వద్దు, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులే ముద్దు" అని ఇచ్చిన పిలుపుతో నూతన సంవత్సర వేడుకల్లో శుభాకాంక్షలు తెలుపుతూ అందచేసిన విద్యా సామాగ్రిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు , స్కేళ్లను అందచేశారు. అలాగే 9వ తరగతి విద్యార్థినులకు నోటు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులంతా కష్టపడి చదివి, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు మండల విద్యాధికారి నాగభూషన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలదుగు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, బిల్లా రమేష్, లోక్కు రమేష్, పట్టణ టీడీపీ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా అధికంగా వాడితే సమతుల్యత లోపిస్తుంది



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 27**

వ్యవసాయం చేసే రైతులు యూరియా అధికంగా వాడటంవల్ల వారు పండించే పంటలపై, నేల నీటిపై దుష్ప్రభావం చూపించి సమతుల్యత లోపిస్తుందని మండల వ్యవసాయ అధికారికే, నీరజ తెలిపారు. మంగళవారం మండలంలోని పందివానిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు యూరియా అధికంగా వాడడం వలన పంటలకు తక్షణ లాభం ఇచ్చినట్లే కనిపించిన, దీర్ఘకాలంలో నేలను నీటిని నాశనం చేస్తుందని సమతులంగా ఎరువుల వాడకం చేపట్టి పంటలను, పర్యావరణాన్ని పరిరక్షించాలి అని తెలిపారు. ఈ రబీ లో ఈ పంట యాప్ నవీకరణ ద్వారా రైతులు ఆన్లైన్ ద్వారా పంట నమోదు వివరములు పరిశీలనతో పాటు, ఫిర్యాదులు చేసే అవకాశం ఇచ్చారు. రైతులకు పంట నమోదు వివరాలు నమోదు ముందు, నమోదు రోజు నమోదు తర్వాత ధృవీకరణతో సమాచారం చరవాణి ద్వారా చేరవేయడం జరుగుతుందని తెలిపారు. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని. దీని కోసం రైతులు వారి స్మార్ట్ ఫోన్ లోని ప్లే స్టోర్లో యూబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ అనే యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా డ్రోన్ సేవలు పొందవచ్చని దీని ద్వారా రైతులు వారి ప్రాంతంలోనే అద్దెకు డ్రోన్ సేవలు సులభంగా పొందవచ్చని వివరించారు. అనంతరం పందివానిపల్లి గ్రామ రైతు సోదరులకు ఏ పి యఫ్ ఆర్ పోర్టల్ నందు రైతుల రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. తమ పరిధిలోని రైతు సేవ కేంద్రంలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి

### ఆ తల్లి చల్లని దీవెనలతో ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషంగా జీవించాలి

**కొమరోలు పెన్ పవర్ జనవరి 27**

గ్రామ దేవత అయిన పెద్దమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆ తల్లి చల్లని దీవెనలతో ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి కోరారు. కొమరోలు మండలం పొట్టి పల్లె గ్రామంలో పెద్దమ్మతల్లి తిరుణాల మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆ గ్రామ పెద్దలు తిరుణాల కమిటీ సభ్యులు అందించిన ఆహ్వానం మేరకు కుందూరు నాగార్జున రెడ్డి, బేస్తవారిపేట మండల పరిషత్ అధ్యక్షులు ఓసూరారెడ్డి, కొమరోలు మండల వైసీపీ నేతలు మంగళవారం పొట్టి పల్లె గ్రామానికి వెళ్లి పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు .ఆ సందర్భంగా వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి, కొమరోలు మండల వైసిపి పరిశీలకులు బేస్తవారిపేట మండల అధ్యక్షులు ఓసూరారెడ్డి, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండలం వైసిపి సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని, జాజం వెంకటరమణ, జిల్లా




వైసీపీ ప్రచార కమిటీ కన్వీనర్ చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, పలువురు సర్పంచులు వైసీపీ నేతలకు పొట్టి పల్లి గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు గ్రామం వెలుపల ఘన స్వాగతం పలికి, పెద్దమ్మ తల్లి కండువాలు వేసి ఆహ్వానించారు. ఆ మేరకు నాగార్జున రెడ్డి తదితర నేతలు పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలందరిపై చల్లని కరుణ కటాక్షాలు ప్రసరింప చేస్తూ ఉండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పోట్లూరు గ్రామ పంచాయతీని సందర్శించిన జిల్లా అధికారి ఎం.వెంకటేశ్వరరావు

### ఇంటిపన్ను వసూలు, స్పెషల్ శానిటేషన్ పై అవగాహన.

### గ్రామ పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు





**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 27**

జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు మండలం పరిధిలో ఉన్న పోట్లూరు గ్రామ పంచాయతీని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో తిరిగి పరిసరాల పరిశుభ్రతను గమనించి స్థానిక ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వీటితోపాటు స్థానిక అధికారులకు సంబంధిత సిబ్బందికి ఇంటి పన్ను వసూలు స్పెషల్ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటి పన్ను ఆన్లైన్ విధానం ద్వారా, ముఖ్యగా క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారదర్శక వసూళ్లతో గ్రామపంచాయతీ ఆదాయ వనరులు పెరుగుతాయని, అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ కలిగిఉండాలన్నారు. హరిత రాయబారులకు పలు సూచనలు కూడా చేశారు. తమకు కేటాయించిన ప్రతి ఇంటిని ప్రతిరోజూ తప్పనిసరిగా సందర్శించాలని, తడి చెత్త -- పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వన్ బిన్ వన్ బ్యాగ్ విధానం తప్పనిసరిగా పాటించాలని, వీధులలో గాని రోడ్డు ప్రక్కల గాని ఎక్కడ గార్బేజి హిప్స్ మరియు క్యాటిల్ డన్స్ ఎక్కడ ఉండకూడదన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద వర్మీ ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. పొడి చెత్తను విక్రయించి గ్రామపంచాయతీకి నిధులు జమ చేయాలన్నారు. ప్రతినెల హరిత రాయబారులకు రెమ్యూనరేషన్ పెండింగ్ లేకుండా చెల్లించాలన్నారు. వీటితో పాటు గ్రామంలో ఎక్కడా చెత్త దిబ్బలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సైడ్ కాలువలను తరచుగా శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో, పిడిఓ, గ్రామ నాయకులు ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏ.ఎన్.ఎం, సచివాలయం సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం

**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 27**

పేదల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్రజెండా యే నని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు మండల కేంద్రంలో విరాట్ నగర్ నందు సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వాటిని పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలో ఇళ్ల స్థలాల కోసం పేదలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని నిలవ నీడ లేక గుడిసెల్లో చెట్ల కింద నివాసం ఉంటూ దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. నివాస




ప్రాంతాల్లో రోడ్లు సరిగా లేవని విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సంవత్సరాలు తరబడి వీధి దీపాలు వేయడం లేదని ఆరోపించారు.పారిశుధ్యం లోపించి దుర్గంధం వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. పేదల సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ తిరుపతి రెడ్డి, పి నరసింహులు, అంకమ రావు, ఎన్ పోలయ్య,తిరుమలయ్య,పి తిరుపతమ్మ,కొండలరావు నాగరాజు అన్నయ్య పెద్దన్న పాల్గొన్నారు.

## అల్లినగరం వీఆర్ఏ రంగనాయకులు మృతి గ్రామానికి తీరని లోటు

### రంగనాయకులు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన ఆ గ్రామ వైసిపి నేతలు



**కొమరోలు పెన్ పవర్ జనవరి 27**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వీఆర్ఏ చలువాది రంగనాయకులు మృతి గ్రామానికి తీరని లోటు అని ఆ గ్రామ వైసిపి నేతలు పేర్కొన్నారు .అల్లినగరం గ్రామానికి చెందిన వీఆర్ఏ చలువాది రంగనాయకులు (67) మంగళవారం ఉదయం తీవ్ర అనారోగ్యానికి తమ ఇంటిలో మృతి చెందారు. సమాచారం అందుకున్న ఆ గ్రామ వైసీపీ నేతలు గోల్కొండ చాంద్ భాషా, అబ్దుల్ సుభాన్ ,సత్తార్, మజీద్ ,నాయబ్ రసూల్, రహమతుల్లా ,గఫూర్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ ,తదితరులు చలువాది రంగనాయకులు ఇంటికి వెళ్లి రంగనాయకులు మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. రంగనాయకులు గత 40 సంవత్సరాలుగా తలారిగా, వీఆర్ఏగా అల్లినగరం గ్రామపంచాయతీకి ఎంతో సేవలు అందించారని, గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉంటూ రెవెన్యూ పరంగా ఎంతో సేవ చేశారని వారు పేర్కొన్నారు. ఆ సందర్భంగా రంగనాయకుల కుటుంబానికి ధైర్యం చెబుతూ ,తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. కాగా ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు, వైసీపీ నాయకులు బంగారు విశ్వరూపం ఫోన్ ద్వారా రంగనాయకులు కుమారులకు ధైర్యం చెబుతూ, రంగనాయకులు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## 29న ఒంగోలులో జాబ్ మేళా

### – జిల్లా ఉపాధి అధికారి కె.రమాదేవి

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 27**

జిల్లా ఉపాధి కార్యాలయం, వారి ఆధ్వర్యములో టెన్త్, ఐ.టి.ఐ, ఇంటర్మీడియేట్, ఏదైనా డిగ్రీ, ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువులు పూర్తి చేసిన వారికి ఈ నెల 29న ఒంగోలులోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆక్సియం ఎనర్జీ కన్వర్షన్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, యస్.బి.ఐ బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్, బెజ్వాడ బయోమెడికల్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్, టైరో ఇంపెక్స్, మదర్సన్ సుమి వైరింగ్ ఇండియా లిమిటెడ్, రాయల్ ఎన్ఫీల్డ్, వోల్టాస్, రవిలీలా గ్రానైట్స్ లిమిటెడ్ కంపెనీలలో ప్రొడక్షన్ ఆపరేటర్ అసెంబ్లీ ఆపరేటర్, మేనేజర్, ఉత్కర్ష మేనేజర్, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ అకౌంటెంట్, ఆర్ అండ్ డి కెమిస్ట్, జూనియర్ ..సీనియర్ అకౌంటెంట్, కొనుగోలు.. ప్రొక్యూర్మెంట్ ఆఫీసర్, మిషన్ ఆపరేటర్, ప్రొడక్షన్ ఆపరేటర్ (నాప్స్ ట్రైనీ), ప్రొడక్షన్ ఆపరేటర్ (నాప్స్ ట్రైనీ), ఎంఐఎస్ అండ్ ఎగ్జిమ్ ట్రైనీ, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, ఆపరేటర్లు సెక్టార్ లలో వివిధ రకాల ఖాళీలను భర్తీచేయుటకు ఏదైనా విభాగంలో టెన్త్, ఐ.టి.ఐ, ఇంటర్మీడియేట్, ఏదైనా డిగ్రీ, ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువులు పూర్తి చేసిన వారికి ఇంటర్వ్యూ లు గురువారం ఉదయం 10:00 గం.ల నుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జీతం నెలకు 12,000/- నుండి 37,500/- వరకు ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందని, కె.రమాదేవి తెలిపారు. జిల్లాలోని 18సం నుండి 35 సం,,మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఇంటర్వ్యూ కు ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరములకు https://employment.ap.gov.in/ లేదా ఆఫీసు పని సమయాల్లో 08592 281776 లను సంప్రదించాలని కోరారు.

## సిమెంట్ రోడ్డును పరిశీలించిన మన్నేపల్లి కార్తీక్ నాయుడు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 27**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో మండల కేంద్రం సీఎస్పురం పరిధిలోని పామూరు రోడ్డులో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మంగళవారం పంచాయతీ వార్డు మెంబర్, మండల టీడీపీ యువ నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంట్రాక్టర్ సిమెంట్ రోడ్డు పనులను పూర్తి చేసి, రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ వేసి సదును చేయడంతో పనులు పూర్తయ్యాయని వాహనదారులు ఈ రోడ్డులో సురక్షితంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. నాణ్యమైన రహదారి నిర్మాణం వల్ల స్థానికులకు, ప్రయాణికులకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి పీరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలి.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవటమే అందరి లక్ష్యం కావాలి -గ్రామస్థాయి కమిటీ నిర్మాణాలకు అందరు సహకారం అవసరం.

## త్వరలో రోజుకు నాలుగు పంచాయతీలలో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం -గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి.





**కొమరోలు పెన్ పవర్ జనవరి 27**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొమరోలు వచ్చిన సందర్భంగా నాగార్జున రెడ్డికి వైసీపీ నేతలు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. జడ్పిటిసి సభ్యులు సారే వెంకటనాయుడు నివాస గృహం వద్ద కుందూరు నాగార్జున రెడ్డికి శాలువా పూలమాలతో సన్మానించి ఆహ్వానించారు .ఆ సందర్భంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీ నుంచి భారీగా తరలివచ్చిన నేతలు కార్యకర్తలను జడ్పిటిసి సభ్యులు వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి నాగార్జున రెడ్డికి పేరుపేరున పరిచయం చేశారు. ఆ సందర్భంగా నాగార్జున రెడ్డి కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ 2011 నుంచి కొమరోలు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తున్నదని, ఎన్ని ఒత్తిడిలు, బెదిరింపులు, అవాంతరాలు ఎదురైనా కార్యకర్తలు ధైర్యంగా నిలిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలుస్తూ వస్తున్నారని వారి సేవలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. దీనితో కొమరోలు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెక్కుచెదరని కంచుకోటగా పేరుపొందిందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందుకు అనువైన ప్రణాళికను రూపొందించారని ఆయన పేర్కొన్నారు .గ్రామస్థాయిలో గ్రామ కమిటీల నిర్మాణం జరగవలసి ఉన్నదని ,వాటితో పాటు రైతు, మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ ,విద్యార్థి ,సోషల్ మీడియా తదితర 7 అనుబంధ విభాగాలను కూడా ఏర్పాటు చేయవలసి ఉన్నదని తెలిపారు. గ్రామస్థాయి కమిటీలో 78 నుంచి 80 మంది వరకు ఆ గ్రామంలోని అన్ని కులాలు మతాలను కలుపుకొని సభ్యులుగా ఉంటారని వారికి ఓటర్ లిస్టు తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన సామాగ్రిని అందజేస్తారని పేర్కొన్నారు .గ్రామస్థాయిలో అన్ని కులాలు మతాలను కలుపుకొని గ్రామ కమిటీ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. వివిధ రకాల పంటల కోతల పనులు త్వరలో ముగియనునందువల్ల రెండు మూడు రోజులలో మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించేందుకు ప్రణాళికలు రూపొందించుతున్నామని, రోజుకు నాలుగు పంచాయతీలలో పర్యటనలు సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు .ఆ సందర్భంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయటం, కార్యకర్తల సమస్యలను ,వారు లీగల్గా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించనున్నట్లుగా ఆయన తెలిపారు .గ్రామ కమిటీలోని ప్రతి సభ్యుడు తన కుటుంబంతో పాటు మరో 50 నుంచి 100 ఓట్లను ప్రభావితం చేసే విధంగా కృషి చేయాలన్నారు .వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ, మండల, నియోజకవర్గ ,జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేస్తారని ,అంతేకాక గ్రామస్థాయిలోని కమిటీలో సభ్యునిగా ఉన్న కార్యకర్త మండల ,నియోజకవర్గ ,జిల్లా స్థాయి కమిటీలలో భాగస్వాములుగా ఉంటారన్నారు .గ్రామ కమిటీల నిర్మాణంలో సోషల్ మీడియా అధ్యక్షులు ప్రధాన పాత్ర పోషించవలసి ఉంటుందని ,సోషల్ మీడియా అధ్యక్షులు ఆ గ్రామంలోని కమిటీ సభ్యులందరి ఫోటోలతో పాటు వారి పేర్లు కూడా నమోదు చేయవలసి ఉంటుందని సదరు సోషల్ మీడియా అధ్యక్షులు ధైర్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసే విధంగా ఉండాలన్నారు. పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవడంతో పాటు 2019లో వచ్చిన సీట్ల కంటే 2029 లో అత్యధిక సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే లక్ష్యంగా కృషి చేయాలని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు .కొమరోలు మండలం పెద్ద మండలం అయినందువల్ల మండల స్థాయి కమిటీల నిర్మాణం విషయంలో మరింత విస్తరించవలసి ఉన్నదని తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గం లోని అర్ధవీడు మండలంలో కమిటీల నిర్మాణం పనులు పూర్తయ్యాయని ,ఇక మిగిలిన ఐదు మండలాలలో పర్యటించి కమిటీల నిర్మాణాలను పూర్తి చేయవలసి ఉన్నదని తెలిపారు. ఆ కార్యక్రమంలో బేస్తవారిపేట మండలాధ్యక్షులు ,కొమరోలు మండల వైసీపీ పరిశీలకులు ఓసూరారెడ్డి ,జడ్పిటిసి సభ్యులు వెంకట నాయుడు, వైసీపీ మండల సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరీగా రవికుమార్, కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని, ఎన్ తిరుపతి రాజు, జాజం వెంకటరమణ ,సారే సుజాత, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ రమణారెడ్డి ,జేఏసీ కన్వీనర్ వి మోహన్ రెడ్డి, చింతల పల్లె మాజీ సర్పంచ్ సారే జనార్ధన్ నాయుడు, బాదినేనిపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి, పుల్లారెడ్డి పల్లి సర్పంచ్ వైజా నారాయణరెడ్డి ,నల్లగుంట్ల సర్పంచ్ గుడిపాటి ప్రదీప్, సూరవారిపల్లె వైసీపీ నేత బాదర్ రెడ్డి, నల్లగుంట్ల వైసీపీ నేత గుడిపాటి ప్రసాద్, ఎడమ కళ్ళు ఎంపిటిసి సభ్యురాలు భర్త వాసుదేవ రెడ్డి, వైసీపీ జిల్లా డాక్టర్ల సంఘం ప్రతినిధి గోల్కొండ అబ్దుల్ సుభాన్, అల్లినగరం వైసిపి నాయకులు గోల్కొండ చాంద్బాషా, రహంతుల్లా, ఎర్ర నాగుల చిన్న ఓబులేసు, తిరుమలయ్య, బుస్సార రాజు, జి వెంకటాపురం వైసిపి నాయకులు సురేష్ కొమరోలు పట్టణ వైసిపి నాయకులు నేపాలి ఖాజా, వైసీపీ జిల్లా మహిళా విభాగం సమన్వయకర్త బండారి శిరీష, సోషల్ మీడియా ప్రతినిధులు అవినాష్ తో పాటు పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మండలంలోని 14 గ్రామ పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో నేతలు కార్యకర్తలు తరలివచ్చి పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి పి మధుబాబు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 27**

పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతు రైతుసేవా కేంద్రాలలోని వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు ద్వారా రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవలని మండల వ్యవసాయ అధికారి పి మధుబాబు అన్నారు మండలంలోని చింతలపాలెం , కొండబోయినపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలలో సాగు చేసిన వరి మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించి సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పి.మధుబాబు మాట్లాడుతూ వరి పంటలో ఆకు చుట్టు పురుగు నివారణ యాజమాన్య పద్ధతులు గురించి,మొక్కజొన్న పంటలో యాజమాన్య పద్ధతులు గురించి,కంది పంటలో పూత దశలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులను సంప్రదించి పంట నమోదు చేపించుకోవలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యన్ రమేష్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటిన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్ఓ





**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 27**

పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ వద్ద వున్న అన్నా క్యాంటిన్ ను జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వర రావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీరు ఏమి పని చేస్తున్నారు, భోజనం ఎట్లా వున్నది తదితర వివరాలను ఆరా తీసారు. ఆవరణలో పారిశుద్ధ్యం, ప్లేట్ లు వేడినీళ్ళతో శుభ్రం చేయడం, ఆహార నాణ్యత ఉండేలా చూడాలని, ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం క్యాంటీన్ లో స్వయంగా భోజనం చేసి, భోజనం ఏర్పాట్లు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

# అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె జరుగుతుందను జయప్రదం చేయండి -సిఐటియు



**పామూరు, పెన్ పవర్ జనవరి 27**

ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె జయప్రదానికై పామూరు అంగన్వాడి సెక్టార్ లో కరపత్రాలతో ప్రచారం చేసిన సిఐటియు నాయకులు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు షేక్ అల్లా బకాష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ, పి ఎఫ్, ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా స్కీమ్ వర్కర్లను గుర్తించాలి, రిటైర్డ్ పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని, లేబర్ కోడ్ రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అల్లా బకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి, రమీజా, లక్ష్మీ రాజ్యం, వాణి పార్వతి నారాయణమ్మ, అనిత, రామ సుబ్బులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

## - జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు

**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 27**

వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పించాలని కోరుతూ జనవరి 27 తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా, గుడ్లూరులో కెనరా బ్యాంక్ ఉద్యోగులు చేసిన సమ్మెకు సిఐటియు గుడ్లూరు ప్రాంతీయ కమిటీ మద్దతు తెలియజేసింది. బ్యాంకు ఉద్యోగులకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో బ్యాంకు దగ్గర మద్దతు తెలియజేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో 9 యూనియన్ల ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగుల సమస్యపై ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చిందని, ఆ హామీలు అమలు చేయని కారణంగా ఉద్యోగులు అనివార్యంగా సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని ఆయన అన్నారు. వారానికి ఐదు రోజులు పని కల్పించాలని, బ్యాంకు ఉద్యోగులపై పని భారం పెరిగి ఇబ్బందులు పాలు అవుతున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్, కొట్టే వెంకయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున, రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామా కృష్ణయ్య, రామాల శ్రీనివాసరెడ్డి, ఎం.సుభాన్, కే.నారాయణ, సీపీఎం నాయకులు ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

**వలేటివారిపాలెం, పెన్ పవర్ జనవరి 27**

పశువైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని , ఈనెల 31 నాటికి పశుగ్రాసం సాగు చేసే రైతుల వివరాలను తప్పక నమోదు చెయ్యాలని వలేటివారిపాలెం పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు అన్నారు. మంగళవారం స్థానిక వలేటివారిపాలెం పశువైద్య శాల ఆవరణలో లింగసముద్రం మరియు వలేటివారిపాలెం మండలాల పశువైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది రైతు సేవా కేంద్రాల్లో సమయపాలన పాటించాలని తెలిపారు . రైతులను నుంచి ఫిర్యాదులు వస్తే అట్టి సిబ్బంది కఠిన చర్యలు ఉంటాయన్నారు. తాను ఎప్పుడు తనిఖీ వస్తానో చెప్పనని, తన తనిఖీ సమయంలో పశుపోషకులకు అందుబాటులో లేని సిబ్బంది పై చర్యలు ఉంటాయన్నారు. పశువులకు భీమా చేయించాలని , ఆ బాధ్యత సిబ్బందిదే అన్నారు. అనంతరం



ఆల్బనిఖ్ మందుల కంపెనీ వారు గొర్రెల పెంపకం దారులకు ఉచితంగా లివర్, కాల్షియం టానిక్ లను కంపెనీ ప్రతినిధి చంద్ర ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల జెవిఓ రమణయ్య, లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ శ్రీలత, శ్రీను, గొర్రెల పెంపకదారులు నాగేశ్వరరావు, కొంకా నరసింహ, సిబ్బంది కిరణ్, తిరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన యువగళం యాత్రకు మూడేళ్లు

## బొల్లా నరసింహారావు -తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు

**పామూరు, పెన్ పవర్ జనవరి 27**

మూడేళ్లు గడిచిన తరువాత కూడా యువగళం జ్ఞాపకాలు ప్రజల్లో సజీవంగా ఉన్నాయని, పాదయాత్రలో కలిసిన కుటుంబాలు, వినిపించిన కథలు, ఇచ్చిన హామీలు ఇప్పటికీ ప్రజల చర్చల్లో నిలిచేలా చేశాయని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు చెప్పారు. ఈ సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తయ్యాయని, ఇది ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక




ప్రయాణమని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు పేర్కొన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమై కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల హృదయాలను తాకిన సామాజిక ఉద్యమంగా నిలిచిందని బొల్లా నరసింహారావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, యువత నుండి రైతుల వరకు, మహిళల నుండి కార్మికుల వరకు ప్రతి వర్గం సమస్యలను నేరుగా విన్న పాదయాత్రగా ఇది రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని బొల్లా నరసింహారావు తెలిపారు.

# విద్యుత్ టారిఫ్‌ల పై ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

## - పాల్గొన్న 71 మంది విద్యుత్ వినియోగదారులు -ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు వెల్లడి




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 27**

2026 -2027ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ ఛార్జీల పై ఎ.పి.ఈ.ఆర్.సి నిర్వహించిన 4 రోజుల ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా 71 మంది ప్రజాభి ప్రాయ కార్యక్రమంలో పాల్గొని తమ అభ్యర్థలను తెలియజేశారని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీరు కట్టా.వేంకటేశ్వర్లు వెల్లడించారు. మంగళవారం ఎస్ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి .పి. ఐ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు 2026-27 టారిఫ్ ప్రతిపాదనలపై వారి అభ్యంతరాలను వినతి పత్రశీ రూపంలో అందజేశారని ఆయన తెలిపారు. 4 రోజుల పాటు జరిగిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రాష్ట్రం మొత్తంలో అందులో 32 మంది ప్రత్యక్షంగా ,39 మంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారని తెలిపారు. వినియోగదారుల అభ్యంతరాలపై ఏపీ ట్రాన్స్ కో జేఎండీ, 3 డిస్కంలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లు సమాధానాలను తెలియజేసారని ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు.

# పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి-ఎంఈఓ రాజాల కొండారెడ్డి

**సి ఎస్ పురం పెన్ పవర్ జనవరి 27**

రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని నాగులవరం ఉన్నత పాఠశాల, కేజీబీవీ లలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది అమలు చేస్తున్న 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక వల్ల కచ్చితంగా మెరుగైన ఫలితాలు



సాధించవచ్చన్నారు రోజువారి పరీక్షల వల్ల విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి మెరుగుపరిచేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు 10వ తరగతి స్టడీ అవర్స్ కి విద్యార్థుల హాజరు తక్కువగా ఉంటుందని నూరు శాతం విద్యార్థులు హాజరయ్యాలా ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి డేవిడ్, ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, ఉపాధ్యాయులు , విద్యా కమిటీ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి పౌరులు

**పొన్నలూరు పెన్ పవర్,జనవరి 27**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నేటి విద్యార్దులే రేపటి పౌరులు అని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థి తల్లిదండ్రులు తోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు కూడా చాలా అవసరమని అన్నారు. ఇలాంటివి విద్యార్థుల్లో దాగివున్న కళా నైపుణ్యాన్ని బయటికి వచ్చారా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జి రాజేంద్ర బాబు. ఎంఈఓ రవిచంద్రబాబు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల మురళీమోహన్, కొమ్మి వెంకట్రావు, అహ్మద్ హుస్సేన్, విశ్రాంత ప్రాధానోపాధ్యాయులు వెంకట్రావు, నేలపాటి బ్రహ్మయ్య చౌదరి, కొండపి విశ్వేశ్వరరావు, మండల రామయ్య, విటల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు అద్దంకి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం

**అద్దంకి, పెన్ పవర్, జనవరి 27**

అద్దంకి పట్టణ అభివృద్ధి, ఆదాయ వ్యయాలకు సంబంధించిన అద్దంకి పురపాలక సంఘ బడ్జెట్ సమావేశం బుధవారం జనవరి 28న నిర్వహించనున్నారు. స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాల్లో మధ్యాహ్నం 12:00 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని పురపాలక సంఘం కమిషనర్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలను ప్రవేశపెట్టి, కౌన్సిల్ సభ్యుల ఆమోదం తీసుకోనున్నారు. పట్టణంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా ఈ సందర్భంగా చర్చలు జరుగుతాయి అన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు



**గిద్దలూరు పెన్ పవర్, జనవరి 27**

ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని గిద్దలూరు మున్సిపాలిటీలోని మున్సిపల్ కార్మికులు, గిద్దలూరు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి , కోట గడ్డ యుపిహెచ్ డాక్టర్ సూర్య ప్రకాష్ కు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మురళి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు జి విశ్రాంతమ్మ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సమ్మె జరుగుతుందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, అందరికీ ప్రమాద బీమా అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంజలి, రాజమణి, శైలజ, విజయ, కళ్యాణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి రవి, ఐ చంటయ్య, ఈ పాపయ్య, నారాయణమ్మ, సుబ్బమ్మ సిఐటియు నాయకులు జి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ ఒంగోలు లోనే కొనసాగించాలి

### - ఎమ్మెల్యే దామచర్లకు నాన్ టీచింగ్ సిబ్బంది వినతి



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 27**

ఒంగోలులోని ట్రిపుల్ ఐటీనీ ఇక్కడే కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి తమను ఆదుకోవాలని ట్రిపుల్ ఐటీ నాన్ టీచింగ్ సిబ్బంది ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావును కలిసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక టీడీపి కార్యాలయంలో నాన్ టీచింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ను కలిశారు. 2016 సంవత్సరంలో ఒంగోలులో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేశారని, అప్పటి నుండి 300 మంది నాన్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒంగోలులోని ట్రిపుల్ ఐటీనీ కనిగిరికి తరలించడం వల్ల తామంతా రోడ్డున పడతామన్నారు. నాన్ టీచింగ్ సిబ్బంది అయిన తమకు అరకొర వేతనం ఇస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కనిగిరికి వెళ్లి పనిచేయడం కష్టంగా ఉంటుందని, ఒకవేళ అక్కడకు వెళ్ళినా తమ ఉద్యోగాలకు గ్యారంటీ లేదన్నారు. పదేళ్ల నుండి ఒంగోలులో నడుస్తున్న ట్రిపుల్ ఐటీనీ యధావిధిగా కొనసాగేలా చూడాలని వారు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ట్రిపుల్ ఐటీనీ ఒంగోలులోనే కొనసాగేలా కృషి చేస్తానని నాన్ టీచింగ్ సిబ్బందికి హామీ ఇచ్చారు.

## దోమల నివారణకు డ్రోన్ ద్వారా ఫాగింగ్ చర్యలు - ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు






**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 27**

దోమల బెడదను నివారించడానికి డ్రోన్ కెమెరా ద్వారా ఫాగింగ్ కు చర్యలు తీసుకుంటున్నామని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. మంగళవారం స్థానిక గుంటూరు రోడ్డులోని పోతురాజు కాలువ వద్ద ఒంగోలు నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన దోమల నివారణకు డ్రోన్ ద్వారా ఫాగింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. సందర్భంగా దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ దోమల ద్వారా డెంగి మలేరియా జ్వరాల బారిన పడటం జరుగుతుందని దాని నివారించడానికి మాన్యువల్ ద్వారానే కాకుండా డ్రోన్ ద్వారా కూడా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో గల 15 ప్రధాన బహిరంగ కాలువల లో కూడా డ్రోన్ ద్వారా ఫాగింగ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు రాత్రి పూట పోతురాజు కాలువలో చెత్తా, ఇతరత్రా వస్తువులను వేయవద్దని సూచించారు . ప్రజారోగ్యం దృష్ట్యా ప్రజలు కూడా తమ బాధ్యతలను విస్మరించకూడదని చెత్త సేకరణకు ఇంటింటికి వస్తున్న నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరం మేయర్ గంగాడ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి మల్లికార్జున్ రావు, కార్పోరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి - దద్దాల

### పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్సీపీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత కమిటీ నిర్మాణ సమావేశం.

### ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ పరిశీలకులు కసుకుర్తి ఆదేన్న.





**పామూరు, పెన్ పవర్, జనవరి 27**

వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కనిగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దద్దాల నారాయణ యాదవ్ గారు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కనిగిరి వైయస్సార్సీపీ కార్యాలయం లో గ్రామ కమిటీల ( సంస్థాగత ) నిర్మాణంపై మున్సిపాలిటీ, ఆరు మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో ఆయన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ కనిగిరి నియోజకవర్గం పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదేన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అవి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 10వ తేదీ లోపు గ్రామ కమిటీలను పూర్తి చేయాలని, తరువాత అందరికీ పార్టీ ఐడి కార్డులు అందజేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కొరకు అందరూ కష్టపడి పనిచేయాలన్నారు.

**వచ్చే జగనన్న ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం..:** ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు, పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ పరిశీలకులు కసుకుర్తి ఆదేన్న గార్ల సూచనలు, సలహాలతో ఈ కమిటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కమిటీలను పూర్తి చేసే విధానం గురించి వివరించారు. ప్రతి గ్రామంలో గ్రామ పార్టీ కమిటీతో పాటు యువత, మహిళా, రైతు, బీసీ, ఎస్సీ, సోషల్ మీడియా, విద్యార్థి కమిటీలు వేయాలని సూచించారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలని దద్దాల కోరారు. గ్రామస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు ఆయా గ్రామాల్లో భర్తీ చేయాల్సిన పదవులపై దృష్టి సారించాలన్నారు. గ్రామంలో పరిస్థితులు క్షుణ్ణంగా పరిశీలించి, అందరిని కలుపుకుని పోవాలని సూచించారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికారం లేదని ఎవరూ అసంతృప్తి చెందాల్సిన పనిలేదని, మళ్ళీ వచ్చే ఎన్నికలకు జగనన్న సైనికులందరూ సిద్ధం కావాలని, కనిగిరి లో పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించే దిశలో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని చెప్పారు. రానున్నది వైయస్ఆర్సీపీ ప్రభుత్వమని, కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని దద్దాల కోరారు.

**సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం విఫలం**

కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో పూర్తిగా విఫలమైందని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అనేక దొంగ హామీలు కురిపించి, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఆడబిడ్డ నిధి పథకాల హామీలు అమలకు నోచుకోలేదని దద్దాల విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నదని ప్రజా పాలన కాదని, రాక్షస పాలన దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ పంట వివరాలను ఈ-పంట నమోదుకు సమర్పించాలి

### ఎం.ఏ.ఓ బి.రవికుమార్.




**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 27**

రైతులు తమ పంట వివరాలను ఈ-పంట నమోదు కోసం సమర్పించాలన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రం లేదా గ్రామీణ వ్యవసాయ/ఉద్యాన సహాయకులను గానీ సంప్రదించి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ తెలిపారు. నాయుడుపాలెం మరియు చినలాటరపి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామలలో ఎం.ఏ.ఓ రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ-పంట నమోదుతో ప్రయోజనాలను గురించి మాట్లాడుతూ ఈ-పంట నమోదులో ఈ-కేవైసీ, జియోట్యాగింగ్ వంటి ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో వ్యవసాయ/ఉద్యాన సహాయకులు వీఆర్వోలు, రైతుల పొలాలకు వెళ్లి, సర్వే నంబర్ల ఆధారంగా వివరాలు నమోదు చేస్తున్నారన్నారు. రైతులతో కలిసి పొలాలను సందర్శించి, వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ-కేవైసీ కోసం ఆధార్ కార్డు, బయోమెట్రిక్ వేలిముద్రలు అవసరమని, పొలం సర్వే నంబర్, సాగు వివరాలను అందజేయాలని సూచించారు. సమీపంలోని రైతు సేవా కేంద్రంలో లేదా ఆన్లైన్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారిక వెబ్సైట్ ద్వారా నమోదు చేయవచ్చునన్నారు. ఆన్లైన్ సౌలభ్యం లేని రైతులు వి.ఏ.ఏ/ వీ.హెచ్.ఏ లేదా వీ.ఆర్.ఓ సహాయంతో నేరుగా నమోదు చేయించుకోవచ్చునన్నారు. ఈ-పంట నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను కూడా రైతులకు వివరించారు. పంటల కచ్చితమైన డేటా ప్రభుత్వం దగ్గర ఉంటుందని, ఈ-పంట నమోదు చేసిన రైతులకు బ్యాంకుల నుంచి పంట రుణాలు సులభంగా అందుతాయని, అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి పంట బీమా పథకాల్లో చేరడానికి, ఈ-పంటను లెక్కలోకి తీసుకుంటారన్నారు. దీనివల్ల రైతులు పంటలు వేసేటప్పుడు కొంత ధైర్యంగా ఉంటారని, పంట నష్టం జరిగితే తమకు ఆర్థిక సాయం లభిస్తుందనే నమ్మకంతో ఉంటారని వివరించి, రైతులు తాము సాగుచేసిన ప్రతి పంటలను తప్పనిసరిగా ఈ-పంటలో నమోదు చేయించుకోవాలి అని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం మరియు చినలాటరపి గ్రామ నాయకులు, వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## పూల సుబ్బయ్య వెలుగొండ ఫీడర్ కెనాల్ పనులను, నాణ్యతను, పురోగతిని పరిశీలిస్తున్న సిపిఎం ప్రతినిధి బృందం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 27**

మండల పరిధిలోని కొత్తూరు గ్రామం సమీపంలోని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పూల సుబ్బయ్య వెలగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తామని, 2026 జూన్ నాటికి నీటిని విడుదల చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పలుదపాలుగా వెలుగొండ ప్రాజెక్టు పనులను, పురోగతిని పరిశీలిశీచడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును సిపిఎం ప్రతినిధి బృందం ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ ను మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2026 జూన్ నాటికి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి, నీరు విడుదల చేస్తామన్న హామీ మేరకు పనులను వేగవంతంగా నిర్వహించాలని మరియు నాణ్యత ప్రమాణాలు పాటించి ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులను మరియు రిటైనింగ్ వాల్ ను వేగవంతం చేసి, నిధులు కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రానున్న బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు ఫీడర్ కెనాల్ నిర్మాణానికి, వెలుగొండ నిర్వాసితులకు పరిహారం, రెండవ టన్నుల్లో జరుగుతున్న లైనింగ్ పనులకు సరిపడా కనీసంగా 2000 కోట్ల రూపాయలు విడుదల చేసినప్పుడు మాత్రమే 2026 వరద సీజన నాటికి నీరు విడుదల సాధ్యమవుతుందని అన్నారు. బడ్జెట్లో కేటాయించిన నిధుల ప్రాతిపదికనే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కాలంలో వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయడానికి అవకాశం ఉందని అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయింపు లో అలసత్వం వహించినట్లయితే వెలగొండ ప్రాజెక్టు పూర్తికావడం ప్రశ్నార్థం అవుతుంది అన్నారు. క ప్రభుత్వం చెప్పిన మాట నిలుపుకోవాలని, బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రతినిధి బృందంలో సిపిఎం దోర్నాల మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, సిపిఎం దోర్నాల మండల నాయకులు గోదా దావీదు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయండి

### - యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ నాయకులు డిమాండ్ - ఒంగోలు నగరంలో బ్యాంకు ఉద్యోగుల భారీ ర్యాలీ






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 27**

ప్రభుత్వం 12వ ద్వీపక్షక ఒప్పందంలో అంగీకరించిన ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ నాయకులు రాజీవ్ రతన్ దేవ్, రాజేష్ ఖన్నా లు పేర్కొన్నారు. మంగళవారం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు ఎఫ్ బి యు) ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో బ్యాంకు ఉద్యోగులు ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, తద్వారా ఉద్యోగస్తులు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు ఐదు రోజుల పని దినాలను వెంటనే అమలు చేసి హామీను నిలబెట్టుకోవాలని వారు కోరారు. బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన ర్యాలీ నెల్లూరు బస్టాండ్ లోని యూనియన్ బ్యాంక్ దగ్గర నుండి మొదలై చర్చి సెంటర్ పాత మార్కెట్ సెంటర్ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కర్నూల్ రోడ్డు మంగమూరు డొంక జంక్షన్ సాయిబాబా గుడి ఫోర్త్ సెంటర్ కోర్టు సెంటర్ మున్సిపల్ ఆఫీస్ చర్చి సెంటర్ నెల్లూరు బస్టాండ్ లోని యూనియన్ బ్యాంక్ వరకు సాగింది. బ్యాంకు ఉద్యోగుల ర్యాలీకి వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాలు మద్దతు తెలిపాయి. ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, క్లరికల్ యూనియన్ నాయకులు సుధాకర్ రావు, కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ నాయకులు కిషోర్ రెడ్డి, శ్రీధర్, యూనియన్ నాయకులు ఉమాశంకర్, బ్రహ్మానాయుడు, ఏడుకొండలు, హసన్, ట్రేడ్ యూనియన్ నాయకులు రమేష్, శ్రీనివాసరావు, ఎల్ఐసి సంఘం నాయకులు శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వారానికి ఐదు రోజులు

### పనిదినాలు కేటాయించాలి

### బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 27**

వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలు కేటాయించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఆఫ్ యూనియన్ ఎస్ బి ఐ స్టాఫ్ యూనియన్ రంగా ప్రసాద్ ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో నిరసన బైక్ ర్యాలీ చేపట్టారు. ఈనెల 23వ న చీఫ్ లేబర్ కమిషన్ తో జరిపిన చర్చలు విఫలం కావడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ సమ్మెకు పిలుపునిచ్చింది. పట్టణంలో ర్యాలీ అనంతరం బ్యాంకు ఉద్యోగులు చీఫ్ లేబర్ కమిషన్ పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ లీడర్ సుధాకర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఫరూక్ మాట్లాడుతూ, 2015 వ సంవత్సరం నుంచి వారానికి ఐదు రోజులు పని దినాలు కావాలని పోరాటం చేస్తున్నామని గవర్నమెంట్ దీనిపై మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సరైన విశ్రాంతి లేక బ్యాంకు ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నారని యంత్రం కూడా పరిమితికి మించి పని చేస్తే మరమ్మతులకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 90 శాతానికి పైగా డిజిటల్ పేమెంట్స్ జరుగుతున్న నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులకు తగినంత విశ్రాంతిని ఇస్తే తిరిగి ఉత్సాహంగా పనిచేసే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని వారు పేర్కొన్నారు.

## రాజీ మార్గం రాజమార్గం

### - ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి. రాజ్యలక్ష్మి







**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 27**

మధ్యవర్తిత్వం అనే ప్రక్రియ ద్వారా ఇరు వర్గాల ఆమోదంతో సమస్యల పరిష్కారానికి శిక్షణ పొందిన ప్రతి ఒక్క న్యాయవాది ప్రయత్నం చేయాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి. రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఒంగోలు పట్టణం లోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో మీడియేషన్ అనే అంశం మీద న్యాయవాదులకు నిర్వహించిన 40 గంటల శిక్షణా కార్యక్రమం ను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మీడియేషన్ అనేది ఇరువర్గాలు గెలిచినట్టే అనే ప్రక్రియని ఇందులో ఎవరు ఓడిపోరని ఇరువర్గాలు గెలిచినట్టే భావించబడతారని ఈ అవకాశాన్ని న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న వ్యాజ్యాలలో కక్షిదారులు ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ తిరుమలరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి, ఇన్చార్జ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్ హేమలత, షేక్ ఇబ్రహీం షరీఫ్, మధ్యవర్తిత్వం శిక్షకులుగా న్యాయవాదులు ఎస్.పద్మా, ఎస్.అరుణాచలం పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో పండిటి హరీష్.



**పామూరు, పెన్ పవర్ జనవరి 27**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి లోని ముక్కంటిని దర్శించుకుని ఆశీర్వాదం తీర్థ ప్రసాదల స్వీకరించి వేద పండితులచే ఆశీర్వచనం పొందిన తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పందిటి హరీష్.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com